# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

ఆదివారం
15.03.2026


## సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు,ఉయ్యాల కొండయ్య కుటుంబసభ్యులను పరామర్శించిన డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 14**

మునగాల:మండల పరిధిలోని,నరసింహులగూడెం గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఉయ్యాల కొండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఈరోజు గ్రామంలో వారి కుమారుడు, ప్రముఖ న్యాయవాది ఉయ్యాల నరసయ్యను డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రంగారావు, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అయిత విజయ్ కుమార్, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు కొమ్ము విజయకుమార్, హైకోర్టు న్యాయవాది మందుల విప్లవకుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా ఐలు నాయకులు యాదాసు యాదయ్య, లు పరామర్శించారు. ఈసందర్భంగా కొండయ్య చిత్రపటం వద్ద జోహార్లు అర్పించి వారి మృతికి సంతాపం సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, ఐద్వారాష్ట్ర కమిటీసభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి, ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు, నాయకులు సోమపంగు నరసయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తి పన్ను చెల్లించిన 20 వ డివిజన్ కార్పొరేటర్

- రూ.59,836 చెక్ ను బల్దియా అధికారులకు అందజేత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బల్దియా పరిధి 20 వ డివిజన్ కు చెందిన కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ బల్దియా కు చెల్లించాల్సి ఉన్న ఆస్తి పన్ను రూ.59836 కు చెందిన చెక్ ను శనివారం వరంగల్ రాంకీ లోని వారి స్వగృహం లో బల్దియా అధికారులకు అందజేశారు.ఈ సందర్భం గా డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ కలెక్టర్/కమిషనర్ ఆదేశాల మేరకు పన్ను వసూళ్ల లో వేగం పెంచడం జరిగిందని కాశీబుగ్గ సర్కిల్ పరిధి లోని పన్ను చెల్లింపుదారులతో పాటు కార్పొరేటర్ లు ప్రజా ప్రతినిధులు వారు బకాయి పడి ఉన్న ఆస్తి, నల్లా పన్నులను చెల్లించి బల్దియా ఆర్థిక పురోభివృద్ధి కి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఆర్ ఐ సోహైల్ వార్డు ఆఫీసర్ బిల్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధురాలి కుటుంబానికి విష్ణు సహస్రనామ పారాయణం గ్రూపు చేయూత

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ లేబర్ కాలనీలో అద్దె ఇంట్లో జీవనం గడుపుతున్న 70 సంవత్సరాలు దాటిన సుశీలమ్మను పోషించుకునే సమయంలో కొడుకుకు పెరాలసిస్ వచ్చి మంచంలో పడ్డాడు. ఆ తల్లి సుశీలమ్మ ఏదో ఒక పని చేస్తూ కొడుకును కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తోంది. తినడానికి నిత్యావసరాలు లేక చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని విష్ణు సహస్రనామ పారాయణం గ్రూప్ వ్యవస్థాపకులు గర్నెపెల్లి సుధాకర్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో గ్రూపు సభ్యుల సహకారంతో సేకరించిన ఒక నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం, పప్పులు, నూనె, కూరగాయలు ఇలా అన్ని వస్తువులు శనివారం గోశాలలో పారాయణం అనంతరం సుశీలమ్మకు సభ్యుల చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పూజారి లక్ష్మణస్వామి, జి.బుచ్చన్న, జి.మాధవి, ఐత రవీందర్, దివ్వేల పూర్ణచందర్, ఉమాదేవి, లావణ్య, రాధిక, శార్వాణి, రామేశ్వర్, కె.వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, మాధవి వెంకటేశ్వర్లు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## 10 వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు ఇవే మా శుభాకాంక్షలు

- భయం వద్దు :- ఆత్మవిశ్వంసంతో పరీక్షలు రాయండి

- అన్నపురెడ్డిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు:- వేముల నరేష్


**అన్నపురెడ్డిపల్లి, మార్చి 14,**

**నీలగిరి వార్త న్యూస్:-**



ఈ రోజు నుంచి జరగబోయే 10 తరగతి పరీక్షలో క్రమశిక్షణతో చదివి పట్టుదలతో మీ లక్ష్యాన్ని చేరుకోవాలి,మంచి మార్కులతో విజయం సాధించి, తల్లి దండ్రులకు , మన ప్రాంతానికి మంచి పేరు తీసుకోరావాలి అని ఆకాక్షిస్తున్నాము, మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము,పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోగలరని మనవి 10 వ తరగతి విద్యార్థిని , విద్యార్థులకు ఇవే మా హృదయపూర్వక ఆశీస్సులు,ఆల్ ది బెస్ట్......

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన సెన్సార్ బోర్డు మెంబర్ రామకృష్ణ






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావు ని సెన్సార్ బోర్డు మెంబర్ అతిమాముల రామకృష్ణ హైదరాబాద్ లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం వెంకటేశ్వర స్వామి ప్రతిమ, పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారి మధ్య జరిగిన చర్చలు ఏవైనా కామారెడ్డి జిల్లాలో బిజెపి యువతలో బిజెపి మరింత అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామకృష్ణకు సూచించారు. అంతేకాకుండా మాజీ ఎంపీ బీబీ పాటిల్ తో ఉన్న సంబంధాన్ని రామచంద్రరావు గుర్తు చేశారు. ఎలాగైనా రాబోయే ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మళ్ళీ బిజెపి కైవసం చేసుకునే దిశగా రామకృష్ణ కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర శాఖ ఏ ఆదేశాలు జారీ చేసిన దానికి కట్టుబడి పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. పనిచేసే వాడికి ఎక్కడున్న తగిన గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు రావాలని రామకృష్ణ కోరడంతో దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు.

## మరణ శాసనం పై దేవ్ జీ సంతకం

- సోను వర్సెస్ దేవ్ జీ - ఆర్ సత్యప్రకాశ్.




**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

అనిల్ భగత్ : మీడియా సృష్టించిన ప్రధాన కార్యదర్శి దేవ్ జీ లీగల్ ప్రహసనం, విచ్ఛిన్నం అవుతున్న సిద్ధాంతం యొక్క పోస్ట్మార్టం అంటూ ఆర్. సత్యప్రకాష్ అనే పేరుతో ఎనిమిది పేజీల లేఖ శనివారం వెలుగులోకి వచ్చింది. విప్లవోద్యమాల చరిత్ర తరచుగా రెండు మార్గాల్లో అంతమవుతుంది ఒకటి వారు అధికారాన్ని చేజిక్కించు కోవడం లేదా తమ స్వంత వైరుధ్యాల భారం కింద నలిగిపోయి విచ్ఛిన్నం కావడం జరుగుతుందని లేఖలో పేర్కొన్న విధంగా నీలగిరి వార్త అందిస్తుంది. ఓ టీవీ ఛానల్ కార్యక్రమంలో మావోయిస్టు పార్టీ మాజీ కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ ఇచ్చిన ఇంటర్వ్యూ ఈ విచ్ఛిన్నానికి ఒక నిదర్శనం అంటూ దీనిని భారత రాజ్యాంగ కోణంలో చూడటం చాలా అవసరం అని అన్నారు. ఏ వ్యవస్థనైతే 'ఫాసిస్ట్' అని పిలుస్తూ నాలుగు దశాబ్దాల పాటు ఒక వ్యక్తి ఆయుధాలు పట్టి, అకస్మాత్తుగా అదే వ్యవస్థకు చెందిన రాష్ట్ర ముఖ్యమంత్రితో కూర్చుని 'లీగల్' కావడానికి షరతులు నిర్ణయించడం అనేది కేవలం ఒక వ్యక్తి హృదయ పరివర్తన మాత్రమే కాదు, అది ఒక మొత్తం సంస్థాగత నిర్మాణం కూలిపోవడానికి సజీవ సాక్ష్యం. దేవ్ జీ వ్యాఖ్యలలో కనిపిస్తున్న సైద్ధాంతిక వైరుధ్యాలు మరియు వ్యూహాత్మక పగుళ్లు భారత ప్రజాస్వామ్యానికి ఒక కొత్త ప్రశ్నను లేవనెత్తుతున్నాయని ఇది నిజంగా శాంతి వైపు వేస్తున్న అడుగా ? లేక తిరుగుబాటు అణచివేత క్రీడలో భాగమా? సిద్ధాంత పతనం మరియు 'లీగల్' కావడమనే సైద్ధాంతిక ప్రహసనం దేవ్ జీ తాను లొంగిపోలేదని బదులుగా అండర్ గ్రౌండ్ నుండి ఓవర్ గ్రౌండ్ వంటి చట్టవిరుద్ధం నుండి చట్టబద్ధంగా మారానని చెప్పుకోవడం కేవలం భాషా గారడీ మాత్రమే అన్నారు. నేను చాలా లోతుగా చదివి, అర్థం చేసుకున్న మావోయిస్టు పార్టీ 'వ్యూహం-ఎత్తుగడల పత్రం స్పష్టంగా ఏమి చెబుతుందంటే రహస్య నిర్మాణం మరియు సాయుధ విభాగం పి.ఎల్.జీ.ఏ లేకుండా ఏ విప్లవ పార్టీ కూడా తన మనుగడను కాపాడుకోలేదు. మావోయిజం యొక్క ప్రాథమిక సూత్రమే తుపాకీ గొట్టం ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోవడం. తాను పార్టీ పై నిషేధాన్ని ఎత్తివేయించాలను కుంటున్నానని, దానిని ఒక 'లీగల్' రాజకీయ పార్టీగా పనిచేయనివ్వాలని దేవ్ జీ చెప్పినప్పుడు, ఆయన స్వయంగా ఆ సిద్ధాంతం యొక్క మరణ శాసనం పై సంతకం చేస్తున్నారు. దేవ్ జీ ఇదంతా తెలియక కచ్చితంగా చేయడం లేదు. తన ప్రాథమిక నిర్మాణంలోనే సాయుధ విప్లవ బీజాన్ని కలిగి ఉన్న ఏ పార్టీకి కూడా భారత రాజ్యాంగ పరిధిలో చోటు లేదు. రాజ్యాంగం 'భావప్రకటనా స్వేచ్ఛ' మరియు 'సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కు'ను ఇస్తుంది, కానీ అది 'సమాంతర అధికారాన్ని' సహించదు. తాను పీ.ఎల్.జీ.ఏ ను రద్దు చేస్తానని, కానీ పార్టీని సజీవంగా ఉంచుతానని దేవ్ జీ చెప్పడం, మావోయిస్టు తత్వశాస్త్రంతో చేస్తున్న భయంకరమైన రాజీ అంటూ దీనిని పార్టీ కరుడుగట్టిన క్యాడర్ ఎప్పటికీ అంగీకరించదన్నారు. ఎందుకంటే ఇది ఒక యోధుడు తాను యుద్ధాన్ని కొనసాగిస్తానని కానీ తన కత్తి, కవచాలను వదిలేస్తానని చెప్పినట్లే ఉంటుంది. ఒక పౌరుడిగా ఎవరైనా ప్రధాన స్రవంతిలోకి రావాలని అనుకోవడం సానుకూల మార్పుగా మనం పరిగణించవచ్చు, కానీ ఒక విశ్లేషకుడిగా ఇది మావోయిజం యొక్క పరివర్తన కాదని, అది పార్లమెంటరీ రివిజనిజం (సవరణవాదం) వైపు పలాయనం అని స్పష్టమవుతోంది దీనిని స్వయంగా మావోయిస్టులు ఎల్లప్పుడూ ద్రోహంగా మరియు విశ్వాసఘాతుకంగా భావిస్తారు. వామపక్షమైనా, మితవాదమైనా ఇతర రాజకీయ పార్టీల మాదిరిగానే ఇది మావోయిస్టులను కూడా అవినీతిమయం చేస్తుంది. సోనును విలన్ గా చిత్రీకరించడం ఎంతవరకు సబబు?

మావోయిస్టు ఉద్యమ చరిత్రలో చీలికలు మరియు అంతర్గత కలహాలు కొత్తేమీ కాదు, కానీ నేడు మనం నిలబడి ఉన్న కూడలి ఏదో ఒక సాధారణ సైద్ధాంతిక విభేదాల ఫలితం కాదు మొత్తం యుగాంతపు కథ. ఒకవైపు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోను మరియు సతీష్ అలియాస్ అసన్న వర్గం ఉంటే మరోవైపు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ మరియు దామోదర్ల ఏకాకి విలాపం ఉంది. ఒక పౌరుడిగా మనం ఈ పోరాటాన్ని చూసినప్పుడు, ఇందులో విప్లవం కంటే ఉనికిని కాపాడుకునే తపన ఎక్కువగా కనిపిస్తుంది. దేవ్ జీ ఇచ్చిన ఇంటర్వ్యూ వాస్తవానికి గత కొన్నేళ్లుగా మావోయిస్టు పార్టీలో రగులుతున్న గాయాన్ని కెలికినట్లే ఉంది. సోను, సతీష్ పై దేవ్ జీ చేసిన అతిపెద్ద ఆరోపణ ఏమిటంటే వారు పార్టీ యొక్క ప్రజాస్వామ్య కేంద్రీకృత విధానాన్ని పక్కనపెట్టి శత్రువుతో చేతులు కలిపి ఉద్యమానికి వెన్నుపోటు పొడిచారని. కానీ ఇక్కడ ఒక తటస్థ విశ్లేషకుడిగా మనం భావోద్వేగాలకు అతీతంగా 'సోను వర్సెస్ దేవ్ జీ' విభేదాలను నిర్వచించే ఆ చేదు వాస్తవాలను చూడాలి. సోను మరియు సతీష్ లది ద్రోహం అని దేవ్ జీ చెప్పడం వాస్తవానికి అది సామూహిక వలస రూపాన్ని సంతరించుకుంది. సోను ఇచ్చిన ఒక్క పిలుపుతో 2500 మందికి పైగా క్యాడర్లు తమ ఆయుధాలు, వనరులతో సహా ప్రధాన స్రవంతిలో చేరినప్పుడు, అది కేవలం ఒక నాయకుడి వ్యక్తిగత నిర్ణయం మాత్రమే కాదు, ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూత్రం అమలయ్యే ఏ లెనినిస్ట్ సంస్థ లోనైనా మెజారిటీయే సర్వోన్నతమైనది. పార్టీలోని ఒక పెద్ద విభాగం సమిష్టిగా ఆయుధాలు వీడాలని నిర్ణయించుకుంటే, దాని అర్థం అట్టడుగు స్థాయిలో క్యాడర్కు నాయకత్వానికి మధ్య సంభాషణ తెగిపోయిందని. సోను తొందరపడ్డారని, మొత్తం కమిటీని విశ్వాసంలోకి తీసుకోలేదన్న దేవ్ జీ వాదన లోతైన వైరుధ్యాన్ని సృష్టిస్తుంది. సోను ఒక్కడే మొత్తం పార్టీని ప్రభావితం చేయగలిగితే, దేవ్ జీ యొక్క 'కేంద్ర కమిటీ' మరియు ఆయన 'సంస్థ' బలం ఏంటి? నిజమేమిటంటే, ఒక ఉద్యమం తన ఔచిత్యాన్ని కోల్పోయినప్పుడు మరియు ప్రభుత్వ సైనిక ఒత్తిడి (ఆపరేషన్ కగార్ రూపంలో) భరించలేనిదిగా మారినప్పుడు, క్యాడర్ తమకు సురక్షితమైన భవిష్యత్తును చూపించగల నాయకత్వం వైపే చూస్తుంది. బహుశా సోను అదే చేసి ఉంటారు, ఆయనతో వచ్చిన 2500 మంది సంస్థ గుండెకాయ ఇప్పుడు దేవ్ జీ వాదనలలో కాకుండా, సోను వాస్తవికతలో కొట్టుకుంటుందనడానికి సజీవ సాక్ష్యం. ఆ సమయంలో సోను మాట విని ఉంటే 500 మందికి పైగా మావోయిస్టు కార్యకర్తలు, నాయకుల ప్రాణాలను కాపాడి ఉండేవాళ్ళం, కానీ కరుడుగట్టిన మూర్ఖత్వం వారి ప్రాణాలను బలిగొంది. దీనికి విరుద్ధంగా దేవ్ జీ వాదన చాలా బలహీనంగా మరియు వ్యక్తిగతంగా కనిపిస్తుంది. ఆయన తనను తాను అరెస్టు అయినట్లుగా చెప్పుకుంటూ లీగల్ కావాలని డిమాండ్ చేస్తున్నారు, కానీ ఆయన వెనుక నిలబడే సంస్థ ఏదీ కనిపించడం లేదు. సోను సిద్ధాంతం పై దాడి చేశాడని దేవ్ జీ చేసిన ఆరోపణ, ఒక నాయకుడు తన బలన్ని కోల్పోయినప్పుడు ఉపయోగించే కాలం చెల్లిన మావోయిస్టు పదం. నేడు దేవ్ జీ ఉన్న పరిస్థితిలో, ఆయన ఒంటరిగా నిలబడి మొత్తం పార్టీకి యజమానిగా ప్రకటించుకుంటున్నారు. రాజ్యాంగ కోణంలో చూస్తే దేవ్ జీ డిమాండ్లు హాస్యాస్పదంగా వైరుధ్యంగా ఉన్నాయి. సాయుధ పోరాటం పై ఆధారపడిన ప్రాథమిక నిర్మాణం ఉన్న పార్టీ పై నిషేధాన్ని ఎత్తివేయాలని ఆయన కోరుకుంటున్నారు. ఆయన పీ.ఎల్.ఏ.ను రద్దు చేయడం గురించి మాట్లాడుతారు కానీ మావోయిస్టు లేబుల్ వదులుకోవడానికి ఇష్టపడరు అంటే ఇది ఒక వ్యక్తి మంట పెడతాను కానీ పొగ రానివ్వను అని చెప్పినట్లే ఉంది. ప్రభుత్వంతో చర్చలలో దేవ్ జీ యొక్క సాఫ్ట్ వైఖరి మరియు సోను, సతీష్ పట్ల ఆయనకున్న చేదు, ఆయన తనను తాను శాంతి దూతగా ప్రభుత్వానికి పరిచయం చేసుకొని తన భద్రతను, రివార్డు డబ్బును సురక్షితం చేసుకోవాలనుకుంటున్న ఒక డీల్ వైపు మాత్రమే అని స్పష్టంగా సూచిస్తున్నాయి. సోను, సతీష్ చేసిన పని కనీసం ఒక సామూహిక వాస్తవికత ఏమిటంటే వారు ఆయుధాలను అప్పగించి స్పష్టంగా ప్రధాన స్రవంతిలోకి వచ్చారు. మరోవైపు, దేవ్ జీ ఒక 'గ్రే ఏరియాలో జీవించడానికి ప్రయత్నిస్తున్నారు. ఆయనకు రివార్డు డబ్బు కావాలి, రాష్ట్ర భద్రత కావాలి, మరియు తన విప్లవ ఇమేజ్ను కూడా కాపాడుకోవాలి. సోను శత్రువుతో చేతులు కలిపాడని ఆయన చేసిన ఆరోపణ, ఆయన ప్రస్తుత ప్రవర్తనకు సరిగ్గా సరిపోతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన సమావేశం మరియు ఆ తర్వాత మీడియాలో ఆయన ప్రత్యేక హక్కుల ఉనికి శత్రువుతో మిలాఖత్ (చేతులు కలపడం) కాదా? బసవరాజ్, హిడ్మా ఎన్కౌంటర్ల వెనుక కోవర్టు హస్తం ఉందన్న దేవ్ జీ వాదన ఆయన ఓటమి నిరాశను తెలియజేస్తుంది. ఉద్యమం అడవుల్లో పట్టు కోల్పోయినప్పుడు, వారు ప్రతి వైఫల్యం వెనుక ఒక ద్రోహిని వెతకడం ప్రారంభిస్తారు. వాస్తవం ఏమిటంటే సాంకేతికత మరియు ఇంటెలిజెన్స్ యుగంలో మావోయిస్టు వ్యూహం పూర్తిగా విఫలమైంది, మరియు దేవ్ జీ లాంటి నాయకులు ఇప్పుడు ఒకరి పై ఒకరు బురద చల్లుకుంటూ చరిత్రలో తమ స్థానాన్ని సురక్షితం చేసుకోవాలని మాత్రమే కోరుకుంటున్నారు. అంతిమంగా, 'సోను వర్సెస్ దేవ్ జీ' యుద్ధం భారత రాజ్యాంగ విజయం మరియు సాయుధ ఉగ్రవాద సైద్ధాంతిక ఓటమికి పత్రం. సోను ఒక పెద్ద సైన్యంతో లొంగిపోయి కొనసాగింపు కథనం మరో భాగంలో మీ ముందుకు...

# వనస్థలిపురంలో ఘనంగా 'కలికితురాయి' చీరల షోరూం ప్రారంభం

**వనస్థలిపురం నీలగిరి వార్త (మార్చ్ 14)**

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పనామా చౌరస్తా సమీపంలో, పిస్తా హౌస్ వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన 'కలికితురాయి' చీరల షోరూం శనివారం ఘనంగా ప్రారంభమైంది. నిర్వాహకురాలు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్, దివంగత తెలంగాణ జానపద కళాకారుడు సాయిచంద్ సతీమణి రజినీ సాయిచంద్ తన కుటుంబ సభ్యులకు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా రజినీ సాయిచంద్ మాట్లాడుతూ..మహిళలకు చీరలంటే ఎంతో మక్కువ. వేడుక ఏదైనా సరే, సాంప్రదాయబద్ధంగా కనిపించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అటువంటి మహిళల మనోభావాలను, నేటితరం ఫ్యాషన్ ధోరణులను దృష్టిలో ఉంచుకుని 'కలికితురాయి' షోరూంను ప్రారంభించాం. మహిళల అభిరుచులకు అనుగుణంగా, అత్యద్భుతమైన డిజైన్లతో ఈ షోరూంను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.మా షో రూమ్ లో పట్టుచీరల నుండి లైట్ వెయిట్ ఫ్యాన్సీ చీరల వరకు అన్ని రకాల చీరలు అందుబాటులో ఉన్నాయన్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం హెవీ వర్క్ చీరలతో పాటు, ఆఫీస్ వేర్ మరియు డైలీ వేర్ కోసం లేటెస్ట్ ఫ్యాన్సీ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. తక్కువ ధరలో అత్యుత్తమ నాణ్యతను అందించడమే మా ప్రధాన లక్ష్యం అని నిర్వాహకురాలు రజిని సాయిచంద్ తెలిపారు. ప్రతి సామాన్య మహిళ నుండి సెలబ్రిటీల వరకు అందరికీ నచ్చే విధంగా, సరసమైన ధరలకే వీటిని అందిస్తున్నామని తెలిపారు. కేవలం వ్యాపారమే కాకుండా, కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకోవడమే మా ప్రథమ లక్ష్యం, వనస్థలిపురం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకురాలు రజిని సాయిచంద్ కోరారు. ఈ కార్యక్రమంలో కాల్వ రాధిక రామ్ రెడ్డి సహస్ర సాంస్కృతి రాఘవ హర్షిత్ ,నిధి ,కుటుంబ సభ్యులు, డివిజన్ స్థానిక ప్రముఖులు మరియు షోరూం సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వికారాబాద్ జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఒక ప్రకటన లో తెలిపారు

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



గృహావసరాలకు, విద్యాలయాలు, ఆసు పత్రులకు ఎల్. పీ.జీ సరఫరాలో ఎలాంటి లోటు లేదని, ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో గృహ అవసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేర సరఫరా చేసేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగిందని, జిల్లామరియు మండలం వారీగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని, గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్ లను ఎవ్వరైనా అక్రమంగా నిల్వ చేసిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన అట్టి వ్యక్తులపై న చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని , బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 7 ( నిత్యావసర వస్తువుల పరిరక్షణ )చట్టం ప్రకారం కఠినచర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.జిల్లా లో గ్యాస్ కు సంబందించిన ఏవైనా సమస్యలు ఎదురైతే జిల్లా కలెక్టరెట్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ నెంబర్ 9885930418 ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఏవైనా సమస్య లుంటే పై నెంబర్ కు సంప్రదిచాలని తెలిపారు.




# రైతులు నిల్వఉంచే ధాన్యనికి రక్షణగా యార్డ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు : ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వివిధ ప్రదేశాల నుండి వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు రైతులు తాము పండించిన ధాన్యన్ని అమ్ముకునేందుకు వస్తున్న సందర్భంలో నిల్వ ఉంచిన ధాన్యనికి రక్షణగా నిఘానిడాలో ఉండేందుకు వీలుగా దాదాపు 40 సీసీ కెమెరాలు గ్రేన్ మార్చేంట్ కమిషన్ ఏజెంట్ ల విజ్ఞప్తి మేరకు రైతుల సౌకర్యర్థం ఏర్పాటు చేసుందుకు మార్కెట్ యార్డ్లో స్థలాలని పరిశీలించిన ఏఎంసి చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ఈ కార్యక్రమంలో ఏఎంసి సెక్రటరీ ఫాసియొద్దీన్, గ్రేన్ మార్చేంట్ కమిషన్ ఏజెంట్ అధ్యక్షులు, కౌన్సిలర్, చిగుళ్లపల్లి.రమేష్ కుమార్ ఏఎంసి సిబ్బంది సాయి కుమార్, రాజు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారిని

- మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ వన్నాల వెంకటరమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నేడు బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి కలిసి ధన్యవాదములు తెలియ చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ వారి వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ , రాష్ట్ర కిషన్ మోర్చా అధ్యక్షుడు లక్ష్మీ నర్సయ్యా పాల్గొన్నారు.








# కొండాపూర్ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

- పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల కొండాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ అల్లా ఉద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో మార్తాండ నగర్ లో శనివారం రోజు ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ పార్టీకి స్థానిక నాయకులతో పాటు మాజీ మంత్రి హరీష్ రావు, కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, బొబ్బ నవత రెడ్డి, సీనియర్ నాయకులు అదర్స్ రెడ్డి, కలిదిండి రోజా, రవి యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, వాలా హరీష్ రావు, రవీందర్ యాదవ్, పొట్ట నరేందర్ యాదవ్, మమత, రామక్రిష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి, మాజిద్, సంతోష్ నాయుడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# క్రమశిక్షణ, దానగుణం, సహనం రంజాన్ నేర్పే మంచి విషయాలు

- టీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 14:**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి అధ్యక్షతన ముస్లింలకు రంజాన్ మాసం సందర్భంగా స్థానిక టీజీవోస్ కార్యాలయంలో శనివారం ఇఫ్తార్ ఇందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టీజీఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ రంజాన్ అనేది కేవలం ఉపవాసం ఉండే నెల మాత్రమే కాదు, ఇది ఆత్మశుద్ధి చేసుకునే నెల. ఈ పవిత్ర మాసంలోనే దివ్య ఖురాన్ భూమిపైకి అవతరించింది. అందుకే ముస్లిం సోదరులందరూ ఈ నెలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పండగ ప్రాముఖ్యత వివరించారు. సూర్యోదయానికి ముందు (సహర్) నుండి సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకు ఆహార పానీయాలు తీసుకోకుండా ఉండటం వల్ల మనసుపై నియంత్రణ, క్రమశిక్షణ పెరుగుతాయని, మన దగ్గర ఉన్న సంపదలో కొంత భాగాన్ని పేదవారికి దానం చేయాలని,ఆకలి విలువ ఏమిటో తెలిసినప్పుడే, తోటివారి ఆకలిని తీర్చాలనే ఆలోచన వస్తుంది, కోపాన్ని వదిలేసి, అందరితో ప్రేమగా మెలగడం ఈ పండుగలోని ముఖ్య ఉద్దేశమని, రంజాన్ పండుగ సమాజంలో శాంతి, సోదరభావం మరియు ఐక్యతను పెంపొందిస్తుంది. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి 'ఇఫ్తార్' విందుల్లో పాల్గొనడం మన భారతీయ సంస్కృతికి ఒక గొప్ప నిదర్శనం, అల్లాహ్ ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుంటూ, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఇఫ్తార్ విందుని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్ గంగవరపు నరేందర్, ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ బి విజయకుమార్, టీజీవో మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసు రావు, కొనిదెన శ్రీనివాసరావు, టీఎన్జీవో కార్యవర్గ సభ్యులు వెంకన్న, దుర్గాప్రసాద్, తాళ్లూరు శ్రీకాంత్, ఏలూరి కోనర్, నాలుగో తరగతి సంఘ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు బిక్కు నాయక్, కాంపాటి వెంకటరమణ, డ్రైవర్ సంఘ అధ్యక్షులు, వెంకటేశ్వరరావు, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, షేక్ అస్లాం, సయ్యద్ జిలాని, ఏమే హలీం గారు, ఎండి ముజాహిద్ గారు, ఏం ఏ గౌస్ , తాజుద్దీన్, జహీరుద్దీన్ , జి పుల్లయ్య రెవెన్యూ అసోసియేషన్, శేఖర్ రంజాన్ అలీ యుటిఎఫ్ అధ్యక్షులు, డాక్టర్ రమేష్ బాబు, , పరిషిక పుల్లయ్య మేదరమెట్ల సుబ్బయ్య కళ్యాణ నాగేశ్వరరావు షేక్ మున్సూర్, వెంకటరావు వై వెంకటేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు



# పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మజ్జిగ ప్యాకేట్లను పంపిణీ చేసిన సర్పంచ్ చింత రవి

**జనగామ జిల్లా: నీల గిరి వార్త**

దేవరుప్పుల మండలం,కామారెడ్డి గూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నేటి నుంచి జరుగుతున్న వార్షిక పరీక్షల దృష్ట్యా చుట్టుపక్కల గ్రామాల నుండి విద్యార్థులు పరీక్ష రాయడానికి కామారెడ్డి గూడెం పాఠశాలకు వస్తున్న క్రమంలో విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయాలని పూర్వ విద్యార్థులు కన్న మల్లేశం,అంజాల నరేష్ లను కోరగా సర్పంచ్ చింత రవి అభిప్రాయం మేరకు వారు సహకారం అందించగా నేడు పాఠశాల విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన సర్పంచ్ చింత రవి. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత,ఆశ కార్యకర్త మహమ్మద్ పర్వీన్,బిఆర్ఎస్ నాయకులు ఈదునూరి శేఖర్ రెడ్డి,గుండె రమేష్,చింత శేఖర్, అరుణ్,సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# పండగలా పబ్లిక్ ఎగ్జామ్స్

**- త్రివేణి డైరెక్టర్- బిబిబివీరేంద్ర చౌదరి**

**నీల గిరి వార్త /ఖమ్మం బ్యూరో**

ఖమ్మం:-- ఈరోజు నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగబోతున్న పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ రాయబోతున్న త్రివేణి విద్యార్థులకు డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి శుభాకాంక్షలు తెలియజేస్తూ పరీక్షలలో చక్కని ప్రతిభ కనబరిచి,ఇంతకాలం పాఠశాలలో నేర్చుకున్న మరియు అనేక పరీక్షలు రాసిన అనుభవంతో చక్కగా రాయాలని, మంచి మార్కులు తెచ్చుకోవాలని తన సందేశం ద్వారా తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి ఖమ్మం విద్యార్థులు గత 22 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా అనేక ర్యాంకులు సాధించి అత్యుత్తమ సంస్థగా నిలబడిందని ఈ సంవత్సరం విద్యార్థులు కూడా అదే పేరును కొనసాగించాలని మళ్లీ త్రివేణి కి మంచిర్యాంకు ఇవ్వాలని ఆకాంక్షించారు. పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థులు మరియు ఇంతకాలం పరీక్షల కోసం వారిని సిద్ధం చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఇంచార్జ్ దగ్గరుండి వారికి మనోధైర్యాన్ని చెబుతూ చక్కగా రాసి మంచి ఉత్తీర్ణతతో, మంచి మార్కులు,మంచి ర్యాంకు సాధించి తద్వారా వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ పదవ తరగతి ఇంచార్జ్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు








# చదువుతున్న పాఠశాలే పరీక్షా కేంద్రం

**- ఆ పాఠశాలకు చెందిన సిబ్బంది పరీక్ష కేంద్రం వద్ద ఉండరు**

**- ప్రభుత్వ ఉపాధ్యాయులు సిబ్బంది మాత్రమే ఇన్విజిలేటర్లుగా వ్యవహరిస్తారు- డిఈఓ... విజయ కుమారి**




**నీల గిరి వార్త - కూకట్ పల్లి**

పదవ తరగతి పరీక్షల్లో జిల్లా విద్యా శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టినప్పటికీ, పరీక్షా కేంద్రాల కేటాయింపులో చోటు చేసుకున్న తప్పిదం, చదువుతున్న పాఠశాలలోనే పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసిన అధికారులు,ఈ చర్యతో విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు కొంత ఆందోళన వ్యక్తం చేశారు,ఈ ఘటన కూకట్ పల్లి మండల పరిధిలోని ,వివేకానందనగర్ లో ఉన్న న్యూ ఏరా స్కూల్ లో చోటు చేసుకుంది,ఈ స్కూల్ లో మొత్తం 337 మంది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉండగా, అందులో 81 మంది విద్యార్థులకు అదే స్కూల్ పరీక్ష కేంద్రం కేటాయించడం జరిగింది, దీంతో పరీక్ష మొదటి రోజు కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడినప్పటికీ విద్యాశాఖ అధికారులు వెంటనే అప్రమత్తమై న్యూ ఏరా పాఠశాల మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని, స్కూల్ కి చెందిన సిబ్బంది,ఇన్విజిలేటర్లను స్కూల్ ప్రాంగణంలో లేకుండా చర్యలు తీసుకున్నారు.

**జాంబ్లింగ్ విధానంలో పరీక్ష కేంద్రాల కేటాయింపు**

కూకట్ పల్లి న్యూ ఎరా స్కూల్ లో చదువుతున్న స్కూల్ లోనే పరీక్ష కేంద్రం ఏర్పాటు కావడంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాధికారిణి పత్రికా ప్రకటన విడుదల చేశారు, అందులో ఆమె మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు 14 వ తేదీన ప్రారంభమవగా. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 257 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా పరీక్ష కేంద్రాలను పాఠశాలల జోన్ల వారిగా విద్యార్థులను కేటాయించడం జరిగిందని. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల కేటాయింపు జంబ్లింగ్ పద్ధతిన సాఫ్ట్ వేర్ సంహకారంతో, పరీక్షల విభాగము సంచాలకులు తెలంగాణ ,హైదరాబాద్ వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపిన జిల్లా విద్యాధికారిణి విజయకుమారి, న్యూ ఎరా పాఠశాలలో మొత్తం 337 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని. ఈ జోన్ లో మొత్తం 4 సెంటర్లను ఏర్పాటు చేసి, మొత్తం 17 పాఠ శాలలకు చెందిన 857 మంది విద్యార్థులను కేటాయించడము జరిగిందని, జంబ్లింగ్ విధానంలో బాగంగా ఇదే పాఠశాలకు చెందిన 80 మంది విద్యార్థులు ఇదే పాఠశాలకు కేటాయించబడ్డారని. ఈ పాఠశాల పరీక్ష కేంద్రముతో, ఇదే పాఠశాల విద్యార్థులను ఒకే చోట కాకుండా జంబ్లింగ్ విధానంలో సాఫ్ట్ వేర్ పద్దతి ద్వారా కేటాయించబడ్డారని, వారందరు ఒకే చోట పరీక్షలు రాయడంలేదని తెలిపారు.

**న్యూ ఎరా స్కూల్ వద్ద ప్రభుత్వ ఉపాధ్యాయులు సిబ్బంది ఇన్విజిలేటర్లు**

ఈ పరీక్షా కేంద్రానికి ఈ పాఠశాల సిబ్బందిని కాకుండా, పుర్తిగా ప్రభుత్వ ఉపాధ్యాయులచేత మాత్రమే, పరీక్షల నిర్వహణకు కేటాయిస్తున్నామని, నలుగురు




సిట్టింగ్ స్క్వాడ్ లను, రెవెన్యూ శాఖ సిబ్బందిని నియమించడంతో పాటు, ఎలాంటి అవక తవకలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా,పకడ్బందీగా , న్యూ ఎరా పరీక్ష కేంద్రంలో పరీక్షలను నిర్వహించడము జరుగుతుందని, పరిక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి అపోహలకు పోకుండా పరీక్షలకు హాజరుకావాలని కోరిన జిల్లా విద్యాధికారిణి విజయ కుమారి.

# అక్రమ నిర్మాణాల పై ఉక్కు పాదం

**- పార్కు స్థలాన్ని పరిరక్షించిన తహసిల్దార్ రాజేష్**

**- ఖబర్దార్ కబ్జాలకు పాల్పడొద్దు తహసిల్దార్**

**- చట్టాన్ని గౌరవించాలని తహసిల్దార్ హితవు**

**నీల గిరి వార్త జవహార్ నగర్**




పార్కుల స్థలాలు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని కాప్రా మండల తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు మల్కాజ్ గిరి జోన్ కీసర సర్కిల్ పరిధిలోగల జవహార్ నగర్ ప్రాంతంలో ఉన్న రాజీవ్ గాంధీ నగర్ బస్తికి చెందిన పార్కు స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ ఆదేశానుసారం ప్రకారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పార్కు స్థలంలో నిర్మించిన అక్రమ బేస్మెంట్ల నిర్మాణాలను జెసిబి సహాయంతో పూర్తిస్థాయిలో తొలగించి పార్కు స్థలాన్ని పరిరక్షించడం జరిగింది ఈ సందర్భంగా మళ్లీ ఎవరైనా ఈ పార్కు స్థలంలో అక్రమ మార్గంలో దౌర్జన్యంగా నిర్మాణాలు చేసేందుకు సాహసించి దూర్సాహసానికి పాల్పడితే పార్కు స్థలం పరిరక్షణ ధ్యేయంగా నిర్మాణాలను తొలగించడంతోపాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.







# వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన యేపూరి శివానందం







**నీల గిరి వార్త మార్చ్ 15 పటాన్చెరు న్యూస్**

పటాన్చెరు మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దల సమక్షంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా పటాన్చెరు నియోజకవర్గం ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు పాల్గొని బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యేపూరి శివానందం ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజశేఖర్, నూతన డైరెక్టర్స్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. కొత్త చైర్మన్కు శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు.

# నీలం మధుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే

**ఢిల్లీలో ఖర్గే ఆశీస్సులు తీసుకున్న నీలం మధు ముదిరాజ్**

**నీల గిరి వార్త మార్చ్ 15 పటాన్ చెరు న్యూస్**



మధుజీ జన్మదిన ముబారక్ అంటూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 14న తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం నీలం మధు ముదిరాజ్ ఢిల్లీ రాజాజీ మార్గ్ లోని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి, శాలువతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే నీలం మధును ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదించారు. బీసీల సంక్షేమం, రాజకీయ అవకాశాలు, సామాజిక స్థితిగతులు, రానున్న రోజుల్లో పార్టీ, ప్రభుత్వ అవకాశాలపై చాలా సేపు ఆయన మాట్లాడారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని కొనియాడారు. ఎప్పటికప్పుడు ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్తూ ప్రజలతో మమేకం కావాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి నాయకుడికి పార్టీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నీలం మధు ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే ఆశీస్సులు తీసుకొని ధన్యవాదాలు తెలిపారు.

# చెత్త సేకరణ లో మున్సిపాలిటీ కి సహకరించాలి

- రోడ్ల పై చెత్త వేయవద్దు
- ఖాళీ స్థలాలలను శుభ్రంగా వుంచవలసిన భాధ్యత యజమానులదే
- 33 వ వార్డులో ప్రజాపాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమం లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

చెత్త సేకరణలో మున్సిపాలిటీకి పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు . శనివారం ఉదయం స్థానిక 33 వ వార్డులోని గణేష్ చౌరస్తాలో జరిగిన ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాగుల వాసు తో కలిసి వార్డులో పర్యటించారు. వార్డులో డ్రైనేజీలు శుభ్రం చేయాలని ప్రజల నుంచి ప్రతి రోజు చెత్త సేకరణ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజలు తమ వీధిలోనికి వచ్చే మున్సిపల్ వాహనానికి ప్రతిరోజు కూడా చెత్తను వేరుచేసి అందించాలని,చెత్తను రోడ్లపై వేయవద్దని అన్నారు. దోమల నివారణకు ప్రతి వార్డులో కూడా ఫాగింగ్ చేయడం జరుగుతుందని, ఏ వార్డులోనైన ఫాగింగ్ జరగకపోతే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఖాళి స్థలాల్లో కంప చెట్లు పెరగకుండా యజమానులు జాగ్రత్తలు వహించాలన్నారు. ఖాళి స్థలాలలో చెత్తాచెదారంలో వేయవద్దని అన్నారు. ఖాళీ స్థలాలకు పెన్సింగ్ వేయించుకోవాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని యజమానులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, శానిటరి ఇన్స్ పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# శ్లోక నర్సరిని సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**


ప్రజాపాలన -పట్టణ ప్రణాళిక లో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్లోక స్కూల్ సమీపంలో గల మున్సిపాలిటీ నర్సరీని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది శనివారం ఉదయం సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కల గురించి మున్సిపల్ సిబ్బంది ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ జూన్ నెల నుంచి ఇంటింటికి మున్సిపాలిటీ ద్వారా పూలు, పండ్ల మొక్కలు సరఫరా చేస్తామని అన్నారు. నర్సరీలో మొక్కల్ని జాగ్రత్తగా పెంచాలని సూచించారు. ప్రజలు మొక్కలను తమ ఇంటి ఆవరణలో పెంచుకోవాలని, ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని ఆమె అన్నారు. మున్సిపాలిటీలో ప్రస్తుతం ఒక లక్ష 81 వేల మొక్కలు పెంచుతున్నామని, ఇంకా తొమ్మిది నర్సరీ లలో మూడు లక్షల వరకు మొక్కలను పెంచుతామని తెలిపారు. జూన్ నెలలో ప్రారంభమయ్యే వర్షాకాలంలో ఈ మొక్కలను ప్రజలకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి , వార్డు కౌన్సిలర్ తన్వీర్ హుస్సేన్, శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టిపివో సోమయ్య, ఏఈ రాజిరెడ్డి, శివప్రసాద్ , వసీమ్,తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక పరిశ్రమల స్థాపనతోనే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ







**నీలగిరి వార్త /మిర్యాలగూడ /మర్చి 14**

మిర్యాలగూడ మండలం ఆలగడప శివారులో నూతనంగా ప్రారంభించబడిన వెలిచేటి రామకృష్ణ రైస్ మిల్లును బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మిల్లులోని అత్యాధునిక యంత్రాలను పరిశీలించి, యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనంతరం సిద్ధార్థ మాట్లాడుతూ ఈ క్రింది ముఖ్యాంశాలను ప్రస్తావించారు: పారిశ్రామికాభివృద్ధి: వెలిచేటి రామకృష్ణ వంటి యువ పారిశ్రామికవేత్తలు ఇలాంటి భారీ రైస్ మిల్లులను స్థాపించడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు మేలు: అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ రైస్ మిల్లు ద్వారా స్థానిక రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర లభించడమే కాకుండా, త్వరితగతిన మిల్లింగ్ ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారం: పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, పారిశ్రామికవేత్తలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెలిచేటి రామకృష్ణ గారు, తుమ్మల ఫణి కుమార్ ,స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు మిల్లు సిబ్బంది పాల్గొన్నారు.

# మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దు

- మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు..
- మైనర్లు నడుపుతున్న 13 ద్విచక్ర వాహనాలు సీజ్.

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వాహనాల తనిఖీలు, జరిమానాలు ప్రజల భద్రత కోసం రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అని ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు శనివారం నాడు జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డు నందు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా మైనర్లు నడుపుతున్న 13 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేశామని ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. నిరంతర వాహనాల తనిఖీలు, వాహనాల జరిమానాలు, ఎన్ఫోర్స్మెంట్ నిర్వహణ అనేది ప్రజల భద్రత రోడ్డు ప్రమాదాల నివారణ కోసమేనని ఎస్ఐ సాయిరాం. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల వారు అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ వారు ప్రమాదంలో పడడమే కాక ఎదుటివారిని కూడా ప్రమాదంలో పడేస్తారని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ అనేది చట్టప్రకారం నేరమని, పిల్లలు వాహనాలు నడుపుతూ దొరికినట్లయితే తల్లిదండ్రులపై,వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ కేసుల్లో చిక్కుకునే పిల్లలకు లైసెన్సులు కూడా రావని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రైవేట్ దీటుగా అంగన్వాడీ కేంద్రాలు

- ఆట:పాటలతో ఫ్రీ స్కూల్
- 3 నుండి 6 సంవత్సరాల విద్యార్థులను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు విద్య తో పాటు అనేక రకములైనటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ బొమ్మలతో కూడిన విద్యను అందిస్తుందని దేవరకొండ పట్టణంలోని 11వ వార్డు అంగన్వాడి టీచర్ వినోద తెలిపారు. ప్రతి పాఠశాలలో చిన్నారులకు పాలు, గుడ్లు ,పౌష్టికాహారంతో పాటు వినోదపరితమైన బొమ్మలతో కూడిన విద్యను అందజేస్తున్నట్లు తెలిపారు. చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




# బూరుగడ్డ ఆలయంలో ఘనంగా సహస్రనామ ఫల పుష్పార్చన

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..**

మండల పరిధిలోని బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో ప్రతి నెల బహుళ ఏకాదశి రోజున సహస్రనామ ఫల పుష్పార్చన కార్యక్రమం జరుగుతుంది అందులో భాగంగా శనివారం పల పుష్పార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది..ఈ కార్యాక్రమం చేయించిన వారు. కొత్త శ్రీనివాసరావు ధర్మపత్ని శైలజ దంపతులు బూరూగడ్డ వాస్తవ్యులు, ఫల పుష్పర్చన కార్యక్రమం సందర్భంగా అన్నదాతఓరుగంటి విజయ ప్రకాష్ ధర్మపత్ని రాధిక దంపతులు, కుమార్తెలు . శ్రీయ .శ్రీజ మిర్యాలగూడ వాస్తవ్యులు, మరియు ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు. అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు. యరగానీ బిక్షం. యరగానీ గురవయ్య. కొత్తా ప్రవీణ్ కుమార్, కొత్తా రవి. గడ్డం నాగయ్య. బాలబోయిన వెంకన్న. లక్ష్మి నారాయణ. మంచాల లక్ష్మయ్య ధర్మపత్ని సరస్వతి, గోవిందరావు మహాలక్ష్మి, రాచమళ్ళ వెంకటయ్య పుష్పలత మరియు మంత్రిప్రగడ లీలావతి. లక్ష్మి. పుష్ప. అనసూర్య. సంధ్యా. సరిత. ప్రసన్న. కవిత. ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్. వై రమేష్. వై ఉపేందర్. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,



# దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లుకు

## - శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన దంపతులకు శాలువతో ఘనంగా సన్మానించి పుష్పం గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవలో నిత్యం అంకితభావంతో పనిచేస్తూ పట్టణ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న శైలజ వెంకటేశ్వర్లు దంపతులు మరెన్నో సంవత్సరాలు ఆనందం, ఆయురారోగ్యాలతో కలిసి జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.వారి దాంపత్య జీవితం ఇలాగే సుఖసంతోషాలతో నిండిపోవాలని, సమాజానికి మరింత సేవ చేయడానికి వారికి దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ వివాహ వార్షికోత్సవ సందర్భంగా మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎ సిరాజ్ ఖాన్, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, ముక్క మాల వెంకటయ్య గౌడ్, మారుపాకుల సురేష్ గౌడ్, పగిడిమర్రి రఘురాములు, హనుమంతు వెంకటేష్ గౌడ్, ఉప్పల శ్రీనివాస్, ఇల్లందుల శ్రవణ్ కుమార్, మోర అశోక్, వాస వెంకటేశ్వర్లు, నక్క వెంకటేష్ యాదవ్, మోర ప్రసాద్, చిలువేరు చంద్రమౌళి, పులిపాటి విజయ్, గుర్రం నిరంజన్, ఏడుపుల గోవిందు, కిన్నెర హరికృష్ణ,ముసిని అంజన్, రమావత్ రాంబాబు, పొన్నెబోయిన సైదులు, శేరిపల్లి బాలరాజు, పాషా, పున్న శ్రీనివాస్, పులిజాల శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.



# పది వ తరగతి పరీక్షలు ప్రారంభం

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో పది వ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలం లోని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాల, చెరువుమాధారం ఉన్నత పాఠశాల, నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 425 మందికి 424 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పర్యవేక్షించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నాపత్రాలను డిపార్ట్మెంట్ ఆఫీసర్లు తీసుకెళ్లారు. అర గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలలోకి వెళ్లారు...




# ఎస్సీ వర్గీకరణ ప్రకారం పార్టీలు రిజర్వేషన్ కల్పించాలి

**- బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు**

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**




ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం ఎస్సీ వర్గీకరణ ప్రకారం రాజకీయ పార్టీలు రిజర్వేషన్ కల్పించి రాబోయే ఎంపిటిసీ, జడ్పిటసీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు సమన్యాయం పాటిస్తూ రిజర్వేషన్లు కేటాయించాలని బహుజన సమాజ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు కోరారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంపిటిసీ, జడ్పిటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ ఉపకులాలతోపాటు మహిళలకు కూడా 33శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడే అన్ని వర్గాల ప్రజలకు సమాన రాజకీయ అవకాశం దక్కినట్టు అవుతుందని బొడ్డు బాబురావు అన్నారు.

# సీఎం కప్ విజేతలకు సన్మానం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఇటీవలహైదరాబాదులో జరిగిన సీఎం కప్ పోటీలలో కరీమాబాద్ అండర్ రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన కివి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు వివిధ పథకాలు సాధించి నగదు పారితోషకాన్ని కూడా గెలుచుకున్నారు.కిక్ బాక్సింగ్ పోటీలలోసల్ల.సాత్విక్ ద్వితీయ బహుమతి సిల్వర్ మెడల్ 15000 రూపాయల పారితోషికం.యోగా పోటీలలోతుమ్మ. పవన్ కుమార్ద్వితీయ బహుమతి,సిల్వర్ మెడల్. 15 వేల పారితోషికంజూడో పోటీలలోపల్లకొండ.సచిన్ బ్రాంజ్ మెడల్,10000 పారితోషికం గెలుపొందారు.ఈ పోటీలలో మూడ విభాగాలలో మెడల్ పారితోషికం గెలుచుకోవడం ఆనందంగా ఉందని పాఠశాల ప్రిన్సిపల్ దాసి.సతీష్ మూర్తి. తెలిపారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్,యోగా శిక్షకులు +.రవితేజ,కిక్ బాక్సింగ్ కోచ్ బి.సంతోష్,జూడో కోచ్ చీ.కుమారస్వామి ఇతర అధ్యాపక బృందం ,విద్యార్థిని విద్యార్థులు,పాల్గొన్నారు.



# ఘనంగా జనసేన పార్టీ13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా జనసేన జూశీషి సభ్యులు గడ్డం రాకేష్ ఆధ్వర్యంలో భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ముఖద్వారం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ నాయకులు డా॥ గోళ్ల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని తెలియజేశారు,పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వారికి అవకాశం కల్పించబోతుంది, ముందు ముందు జనసేన పార్టీలో పెద్దఎత్తున చేరికలు జరగబోతున్నాయని అని అన్నారు,జూశీషి సభ్యులు గడ్డం రాకేష్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాల్సిందిగా త్వరలో అన్ని డివిజన్ లో కమిటీలు వేసి భారీ సభను ఏర్పాటు చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులుముక్కా అభిలాష్, కొల్లూరి అనుదీప్,స్వర్గం హరిధర్, మేకల సురేష్ ,దినేష్,శివాజీ,కార్తీక్ దయాకర్,తదితరులు పాల్గొన్నారు.




# అజం జహి మిల్లు కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు దశలవారీగా

**-ఉద్యమాలకు సిద్ధం కావాలి**

**- వామపక్ష పార్టీల తీర్మానం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

318 మంది కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తక్షణమే మిల్లు స్థలంలో ఇంటి నిర్మాణానికి సంబంధించిన 200 గజాల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు శివనగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో వామపక్ష పార్టీల జాయింట్ సమావేశం ఎన్ వి ఆర్ ఎస్ యూనియన్ అధ్యక్షుడు ఇనుముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలకు నిలుపునివ్వటం జరిగింది

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ బాష్మియా సిపిఎం పార్టీ నాయకులు సింగారపు బాబు రత్నమాల సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు నున్న అప్పారావు ఎం సి పి ఐజిల్లా సహా కార్యదర్శి నర్ర ప్రతాప్ ఎం వి ఆర్ ఎస్ యూనియన్ కార్యదర్శి ఆర్యకృష్ణలు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల కాలంగా మిల్లు కార్మికుల ఇంటి స్థలాల విషయంలో పాలకవర్గాలతోటి నిరంతరం యుద్ధం చేయాల్సి వస్తుందని అజెంజై మిల్లు కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో స్థానిక ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు తీవ్రమైనటువంటి నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని వెంటనే నిర్లక్ష్య వైఖరిని విడనాడి కార్మికుల ప్రయోజనాల కోసం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 2 గజాల స్థలాన్ని కేటాయించాలని ఈ సందర్భంగా 16వ తారీకు నుంచి జరగబోతున్న అసెంబ్లీలో మిల్లు కార్మికుల విషయాన్ని ఏజెండా మీదకి తీసుకురావడానికి స్థానిక ప్రజాప్రతినిధులను కలవాలని కార్మికుల గోడును వెల్లబోసుకోవాలని వాపక్ష పార్టీలు తీర్మానం చేయడం జరిగింది రాష్ట్ర సెంటర్లో ఉన్నటువంటి ప్రతిపక్ష పార్టీలను వామపక్ష పార్టీల నాయకులను కలిసి బిల్లు కార్మికుల విషయాన్ని చర్చించాలని దీనికి ఒక కాయరూపం దాల్చాలని అన్నారు అందుకు అజం జహి కార్మిక వర్గం కూడా ఈ పోరాటంలో ఉండాలని సూచించారు ఆనాడు ఆజా జహీ మిల్లు పోరాటం రాజకీయ నిరుద్యోగులకు ఒక ఉపాధిని కల్పించిందని ఆ ఉపాధితో లభి పొందినటువంటి ప్రజాప్రతితులు నేడు కార్మిక వర్గం పడుతున్నా ఇబ్బందులని పట్టించుకోవడంలేదని వారి ముఖాన కూడా చూసిన పరిస్థితి దరిదాపుల్లో లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఆజం జహిమిల్లు అంటేనే వరంగల్ అని వరంగల్ అంటే అజెంజై మిల్లు అని అంతటి పేరు ప్రఖ్యాతలు ఉన్నటువంటి మిల్లు కనుమరుగై చివరికి ఇంటి స్థలాల కోసం అందులో పనిచేసిన కార్మిక వర్గం తమకు న్యాయం కావాలని రోడ్లెక్కడ బాదేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో ఆరూరి కుమార్ దండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ మేధావి శ్రామిక మిగులు శ్రమను గుర్తించిన గొప్ప వ్యక్తి కారల్ మార్క్స్

**- సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శనివారం కారల్ మార్క్స్ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయం తమ్మెర భవన్ శివనగర్ లో కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ కారల్ మార్క్స్ ఒక గొప్ప మానవ విజ్ఞాన శాస్త్రవేత్త అన్నింటికంటే ముఖ్యంగా ఆయన గొప్పశ్రామిక విప్లవవాది ఆయన మానవ సమాజ విముక్తి పథ నిర్దేశకుడు 19వ శతాబ్దం మానవ సమాజానికి సమర్పించిన ఒక మహోన్నత మానవుడు పెట్టుబడిదారీ సమాజాన్ని కూల్చివేయడానికి ఆధునిక శ్రామిక వర్గ విముక్తికి తోడ్పడడమే ఆయన జీవిత పరమోద్దేశం ఆయన పేరు యుగయుగాల దాకా అమరంగా ఉంటుంది అలాగే ఆ కృషి కూడా చిరస్థాయిగా ఉంటుంది అదనపు విలువ ఆవిష్కారంతో సమకాలిన పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానాన్ని శాసించే ప్రత్యేక గతి నియమాన్ని మార్క్స్ కనుగొనడంలో చరిత్రలో మొదటి సారిగా వెలుగు ప్రసరించబడింది.కామ్రేడ్ మార్క్స్ పరిశోధన జరిపిన ప్రతి రంగంలోనూ తాత్విక చారిత్రక ఆర్థిక సామాజిక వర్గ పోరాట రంగాల్లోని ప్రతి ఒక్క విషయంపై కూడా ఆయన స్వతంత్రమైన లోతైన ఆవిష్కరణ చేశాడు అని అన్నారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి మాట్లాడుతూ మార్క్సిజము అంటే ప్రకృతి మానవ సమాజాల అభివృద్ధిని నియంత్రించే నియమాల విజ్ఞాన శాస్త్రం దోపిడికి పీడనకు గురయ్యే ప్రజారాశుల విప్లవ శాస్త్రం కార్మిక కమ్యూనిస్టు ఉద్యమాలు నేడు అనేక బలహీనతలతో వెనుకంజలో ఉండడానికి గల కారణాలని మార్క్సిజము దృష్టి కోణం నుండి సమీక్షించుకొని శ్రామిక వర్గ అధికారం కోసం ప్రజలను సోషలిస్టు చైతన్యం వంతం చేయడమే నేటి ప్రధాన కర్తవ్యం కమ్యూనిస్ట్ సిద్ధాంత వేత్త కారల్ మార్క్స్ కు జోహార్లు ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘీ ఏలంధర్, జిల్లా సమితి సభ్యులు లాదెళ్ల శరత్, తాళ్లపల్లి జాన్ పాల్, రాజేందర్, చెలుకుల రాజు, నాయకులు నల్ల తీగల కుమార్,జట్టి విజయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా రెండో రోజు





**- గరుడ పటాధివాసము, ధ్వజారోహణం, గరుడ వాహన సేవ,**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో సంతాన వేణుగోపాల స్వామి వైనాతేయ ఇష్టి గరుడ పటాధివాసము ధ్వజా రోహణం, గరుడ వాహన సేవ కార్యక్రమలు అన్ని అంగరంగ వైభవము గా జరిగినవి సంతానం కావలసినవారు వైనాతేయ ఇష్టి లో పాల్గొని గరుడప్రసాదం చాలా జంటలు తీసుకున్నారు అలాగే సాయంత్రం నాలుగు గంటలకి నిషా చుర్ణోత్సవం పసుపు కొట్టుట కార్యక్రమం మహిళా భక్త బృందం ఇరుకుల్ల రాజమణి,కొత్త మాధవి,తోట రేవతి, పబ్బ నర్మద, బెజుగం వనిత, పాలరప శిరీష చాలామంది భక్తులు నిర్వహించారు సాయంత్రం అమ్మవారికి స్వామివారికి ఎదుర్కోల్ల మహోత్సవం కార్యక్రమం లో యాఘ్నికులు ఠయ్యాల రాఘవాచారి ఆలయ అర్చకులు ఆరుట్ల గోపాల చారి , ప్రదీపాచార్యులు బృందం అంగరంగ వైభవంగా జరిపించినారు అలాగే అధ్యక్షులు ఇరుకుల్ల రమేష్ మాట్లాడుతూ రేపు ఆదివారం ఉదయం సుదర్శన నరసింహ ఇష్టి సాయంత్రం స్వామివారి తిరు కళ్యాణోత్సవం కళ్యాణోత్సవం జరుగును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనలని కోరినారు ఈ కార్యక్రమంలో ధర్మకర్త లు బెజుగం రజినీకాంత్, కొత్త వెంకటకృష్ణ, కాసుల సురేష్ బాబు, బొచ్చు భాగ్యలక్ష్మి బ్రహ్మోత్సవ కమిటి సభ్యులు మహిళా భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెలుగు మట్ల భూఆక్రమ దారుల పై చర్యలు - పోలీస్ కమిషనర్

**- భూఅక్రమదారుల అక్రమ ఆస్తులను గుర్తించిన ప్రత్యేక పోలీసు బృందాలు**

**- నిందుతుల ఆస్తుల అటాచ్మెంట్ కోసం చట్ట పరమైన చర్యలు**

**- అక్రమార్కుల బ్యాంక్ ఖాతాల ఫ్రిజ్ కు సిఫార్సు- అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు**

**వేలుగుమట్ల నీల గిరి వార్త**



వేలుగుమట్ల భూఅక్రమదారులు/ నిందితులు వసూళ్లు చేసిన డబ్బును రాబట్టే చర్యల్లో భాగంగా ప్రత్యేక పోలీస్ బృందాలు చేపట్టిన దర్యాప్తులో బాధితుల నుంచి వసూళ్లు చేసిన డబ్బుతో నలుగురు నిందితులు కొనుగోలు చేసిన అక్రమ ఆస్తులను గుర్తించి అటాచ్మెంట్ కోసం చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా కొంతమంది నిందితులు బ్యాంక్ ఖాతాలో జరిగిన నగదు లావాదేవీలను గుర్తించిన పోలీస్ అధికారులు అకౌంట్ ఫ్రీజ్ కోసం బ్యాంక్ అధికారులకు లిఖిత పూర్వకంగాసిఫార్సు చేసినట్లు తెలిపారు. అదేవిదంగా ఇప్పటికే అరెస్ట్ అయిన నిందుతులను పోలీస్ కస్టడీ కోసం పోలీసులు కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. నిందితుల నుండి మరింత సమాచారం సేకరించే దిశగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కేసుల్లోని నిందితులంతా ఓ ముఠాగా ఏర్పడి ఒక్కొక్క ప్లాటును ముగ్గురు నలుగురికి విక్రయించి డబ్బు తీసుకున్నట్లు పోలీస్ దర్యాప్తులో తెలిసిందన్నారు. నిందుతులపై కఠిన చర్యలు తీసుకునేందుకు చట్టపరమైన చర్యలు చేపట్టామని చెప్పారు.

# ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పార్టీ మరింత పటిష్టం దిశగా అడుగులు





**నీలగిరి వార్త /ఖమ్మం బ్యూరో**

ఖమ్మం:- జిల్లా పార్టీ కార్యాలయంలో దీ=ుఖ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రైతుబజార్ అడ్డా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర దీ=ూ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూడ ఆటో కార్మికులు సమాజానికి కీలక సేవలు అందిస్తున్నారని, వారి సంక్షేమం కోసం కార్మిక సంఘాలు బలంగా ఉండాలని ఆయన అన్నారు. దీ=ుఖ ఆటో యూనియన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పని చేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పరచాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆటో కార్మికులకు అనేక హామీలు ఇచ్చినా, ఇప్పటివరకు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పగడాల నాగరాజు విమర్శించారు. ఆటో కార్మికుల సంక్షేమం, భీమా, రుణ సదుపాయాలు, పార్కింగ్ స్థలాల వంటి సమస్యలపై సరైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. దీ=ూ పార్టీ ఎప్పటికీ కార్మికుల పక్షాన నిలబడుతుందని, ఆటో కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గం ఐక్యంగా పని చేస్తూ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని పగడాల నాగరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దీ=ుఖ జిల్లా నాయకులు ఎండివై పాషా, దీ=ుఖ ఆటో యూనియన్ జిల్లా నాయకులు షేక్ సత్తార్ మియా, దడవాయి సంఘం అధ్యక్షులు కుమార్, ఆటో ట్యాలీ యూనియన్ అధ్యక్షులు స్వామి, దీ=ుఖ జిల్లా నాయకులు షేక్ కలీం, జిల్లా నాయకులు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు జానీ భాయ్, రైతుబజార్ అడ్డా కమిటీ సభ్యులు తాటి వెంకటి (అధ్యక్షులు), అడ్డ వైస్ ప్రెసిడెంట్ పాషా, అడ్డ కార్యదర్శి జిలాని, జాయింట్ సెక్రటరీ నాని (నరేందర్), కోశాధికారి నాగరాజు, కమిటీ మెంబర్లు షరీఫ్ షేక్, షేక్ నన్నే, ఏ రవి, ఎండి దస్తగిరి (బబ్బులు) తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ బీజేపీ సమన్వయ సమావేశం

**మేడ్చల్ జిల్లా నిజాంపేట్ నీలగిరి వార్త**

మేడ్చల్ జిల్లా నిజాంపేట్ తెలంగాణ వీణ సర్కిల్ పరిధి ప్రగతి నగర్ బీజేపీ డివిజన్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రబరీగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పా రెడ్డి హాజరై పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి డివిజన్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి అధ్యక్షత వహించగా రాష్ట్ర,జిల్లా సీనియర్ నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.



# చిన్నారుల మధ్య మాద్రి పృథ్వీరాజ్ జన్మదిన వేడుకలు

**సంగారెడ్డి జిల్లా నీలగిరి వార్త**

పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండే మాద్రి పృథ్వీరాజ్ జన్మదిన వేడుకలను శనివారం అమీన్‌పూర్‌లోని మహిమా మినిస్ట్రీస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీ= యువసేన సభ్యులు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వీణ= ఫౌండేషన్ అధ్యక్షుడు మధు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారికి ప్రత్యేకంగా భోజనాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం చిన్నారులు మాద్రి పృథ్వీరాజ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ సేవలో ముందుండే నాయకుడిగా పృథ్వీరాజ్ మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని చిన్నారులు మరియు కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీ= యువసేన సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు మరియు చిన్నారులు పాల్గొన్నారు. మీకు కావాలంటే ఇదే వార్తను ఈనాడు స్టైల్, సాక్షి స్టైల్ లో కూడా మార్చి ఇస్తాను.



# జాతిని ఏకం చేసిన గీతం వందేమాతరం

## - డా. ఆచార్య ఫణీంద్ర

**నీలగిరి వార్త హైదరాబాద్ మార్చ్ 14**

భారత స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమైనదని, భారత జాతిని ఏకం చేసిన గీతమని యువ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ ఆచార్య ఫణీంద్ర అన్నారు. త్యాగరాయ గాన సభ హైదరాబాద్ మరియు భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 14 రెండవ శనివారం రోజున కళా సంగీత నాట్య వేదిక త్యాగరాయ గాన సభ లో జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరై కవి, రచయిత విమర్శకులు శతాధిక గ్రంథ ప్రచురణ కర్త వైరాగ్యం ప్రభాకర్ సంపాదకత్వంలో వెలువడిన వందేమాతరం కవితా సంకలనం మరియు నాకు నచ్చిన పుస్తకం వ్యాస సంకలనాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ కవులను ప్రోత్సహిస్తూ శతాధిక గ్రంథాలను వెలువరించిన వైరాగ్యం ప్రభాకర్ అభినందనీయులని అన్నారు. ముప్పై మంది తెలంగాణాకు సంబంధించిన ప్రముఖ కవులు రాసిన పుస్తకాలపై సమగ్రమైన విశ్లేషణ చేస్తూ 30 మంది రచయితలు అందించిన వ్యాస సంకలనం నాకు నచ్చిన పుస్తకం సాహిత్యం పట్ల అనురక్తిని ఆసక్తిని కలగజేస్తుందని, ఒకే చోట 30 మంది కవులు రాసిన పుస్తకాలను చదివే అవకాశం లభిస్తుందని ఇలాంటి పుస్తకాలను వైరాగ్యం ప్రభాకర్ మరిన్ని వెలువరించాలని కోరారు. విశిష్ట అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నంది అవార్డు గ్రహీత, షార్ట్ ఫిలిం సొసైటీ టి.ఎస్ కార్యదర్శి సాదనాల వెంకటస్వామి నాయుడు మాట్లాడుతూ నేడు వందేమాతర



గీతాన్ని పూర్తిగా చదవాల్సిన అవసరం ఉందని అన్నారు. కవులు తమ రచనలను ఒకటికి రెండు మార్లు చూసుకొని అక్షర దోషాలు లేకుండా జాగ్రత్త పడాలని అన్నారు. నాకు నచ్చిన పుస్తకం వ్యాస సంకలనాన్ని కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండ అసోసియేట్ ప్రొఫెసర్ డా. జరుపుల రమేష్ వందేమాతరం కవితా సంకలనాన్ని ఆధ్యాత్మికవేత్త ప్రవచనకర్త చౌడూరి కళాపీఠం అధ్యక్షులు చౌడూరి నరసింహారావు సమీక్ష చేసిన సభలో ఇరు తెలుగు రాష్ట్రాల కవులతో కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. సభలో పాల్గొన్న కవులను భవానీ సాహిత్య వేదిక సర్టిఫికెట్ మరియు శాలువాతో ఘనంగా సత్కరించింది.

# జహీరాబాద్ గ్రామాలకు రూ.2 కోట్ల ఎన్ ఆర్ ఇ జీ ఎస్ నిధులు సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

## - ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్ : నీలగిరి వార్త**



జహీరాబాద్: నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్ ఆర్ ఇజీఎస్ నిధులు నిధుల ద్వారా రూ.2 కోట్లు మంజూరు అయినట్లు జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు తెలిపారు. మంజూరైన నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను రేపటి నుంచే ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి రోడ్ల వల్ల ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావుకు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్ కు గర్వకారణం....

## - విజన్ ఐఏఎస్ సెమినార్‌లో ఆశావహులకు స్ఫూర్తిని కల్పించిన యుపిఎస్సి టాపర్లు ఎస్. వర్షిత్ రెడ్డి

## - (ఆల్ ఇండియా ర్యాంక్ 259) & విజయసింహ రెడ్డి (ఆల్ ఇండియా ర్యాంక్ 682)









**నీలగిరి వార్త హైదరాబాద్, మార్చి 14**

విజన్ ఐఏఎస్ నేడు ఒక స్ఫూర్తిదాయకమైన సెమినార్‌ను తమ ప్రాంగణంలో నిర్వహించింది. యుపిఎస్సి పరీక్షలలో విజయవంతమైన అభ్యర్థులు తమ ప్రయాణాలు, వ్యూహాలను పంచుకోవడానికి ఒకచోట చేర్చింది. వీరిలో యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్ష 2025లో వరుసగా ఆలిండియా ర్యాంక్ 259 మరియు 682 సాధించిన ఎస్. వర్షిత్ రెడ్డి మరియు విజయసింహ రెడ్డి సైతం ఉన్నారు. తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన ఎస్. వర్షిత్ రెడ్డి , బిట్స్ పిలాని, హైదరాబాద్ క్యాంపస్ (2023) నుండి ఇంజినీరింగ్ పట్టభద్రుడయ్యాడు. తన యుపిఎస్సి ప్రయాణానికి ముందు, అతను ఎట్రోపీ మరియు పోర్టర్ వంటి ప్రముఖ టెక్ సంస్థలతో కలిసి పనిచేస్తూ 2 సంవత్సరాల వృత్తిపరమైన అనుభవాన్ని పొందాడు. ప్రస్తుతం ఆయన విజయవాడలోని డిజిజిఐలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు.

విజయ సింహా రెడ్డి, శ్రీ నిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్‌లో బి. టెక్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆయన స్టేట్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులై ప్రస్తుతం హైదరాబాద్‌లో శిక్షణ పొందుతున్నారు. ఎస్. వర్షిత్ రెడ్డి తన ఐచ్ఛిక సబ్జెక్టుగా ఆర్థిక శాస్త్రాన్ని ఎంచుకున్నారు, అయితే సోషియాలజీని విజయ సింహా రెడ్డికి ఐచ్ఛిక అంశంగా తీసుకున్నారు. వారి విజయం వారి అచంచలమైన అంకితభావం, వ్యూహాత్మక సంసిద్ధత మరియు ప్రజా సేవ పట్ల లోతైన నిబద్ధతకు నిదర్శనం. సెమినార్‌లో మాట్లాడుతూ, వారు తమ ప్రయత్న ప్రయాణంలో స్థిరత్వం, స్వీయ-క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమానికి విజన్ ఐఏఎస్ సౌత్ రీజియన్ బ్రాంచ్ హెడ్ శ్రీ హరేకృష్ణ సింగ్ అధ్యక్షత వహించారు. భవిష్యత్ ఆశావహులకు రోల్ మోడల్‌గా ఉన్నందుకు ఎస్. వర్షిత్ రెడ్డి ,విజయ సింహా రెడ్డి లను ఆయన ప్రశంసించారు. "ఎస్. వర్షిత్ రెడ్డి మరియు విజయ సింహా రెడ్డి సాధించిన విజయాల పట్ల మేము గర్వపడుతున్నాము. వారి ప్రయాణం ఆశావహులైన సివిల్ సర్వెంట్లకు ప్రేరణనిస్తుంది" అని శ్రీ సింగ్ అన్నారు.

# గ్లాకోమా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నీలగిరి వార్త**

జహీరాబాద్: ప్రపంచ గ్లాకోమా దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని డా. సాలిన్స్ ఐ హాస్పిటల్‌లో కంటి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐవైసీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ యువరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు గ్లాకోమా అనే కంటి వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి సంవత్సరం కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్రహాం, ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యర్మియా, కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్ సుమిత్రా రాజ్, చిన్న నర్సింలు, నాగేష్, డేవిడ్, రాజ్‌కుమార్ (జహీరాబాద్) తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## అన్ని మతాల వారిని గౌరవించడం మన దేశ సంస్కృతి కౌన్సిలర్ లావణ్యడాక్టర్ వాసాల శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కౌన్సిలర్ లావణ్య డాక్టర్ వాసాల శ్రీనివాస్ ఆధ్వర్యం లో 5వ వార్డు ఇస్లాంనగర్ మసీదులో ఇఫ్తార్ విందు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డ్ ఇస్లాంనగర్ మసీదులో ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు, కౌన్సిలర్ లావణ్య డాక్టర్ వాసాల శ్రీనివాస్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఇలాంటి మంచి కార్యక్రమంలో భాగస్వాములైన కౌన్సిలర్ లావణ్య డాక్టర్ వాసాల శ్రీనివాస్ ని మస్జిద్ లో ఆహ్వానించి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో బొజ్జ శ్రీను, జడల చిన్న శ్రీను కోరం రవి సమీర్ పాల్గొన్నారు.









## వేములవాడలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల మరియు వేములవాడ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రాజన్న ఆలయ అనుబంధ దేవాలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు అలాగే పట్టణంలోని మహంకాళి చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి మార్గదర్శకత్వంలో నడుస్తూ రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో జనసేన జెండా ఎగురవేసే దిశగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్ పెంటల మహేష్,వేములవాడ నియోజకవర్గ నాయకులు నేరెళ్ళ నరేష్ గౌడ్,కొలగాని చందు,పవన్, చింతపంటి సాయికృష్ణ,ఎడెల్లి హర్షక్,మెడిశెట్టి రోహిత్ శ్రవణ్,సాయి కిరణ్,దుమాల మనోజ్ షాదుల్ల,కామని ప్రశాంత్ పవన్ కళ్యాణ్ అభిమానులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








## మొదటి రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

- విద్యా శాఖ అధికారి రాజు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



శనివారం నుండి మొదలైన పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగి శాయని విద్యా శాఖ అధికారి తెలిపారు. కామారెడ్డి జిల్లా పరిధిలో నిర్వహించిన పదో తరగతి (రాజా) పబ్లిక్ పరీక్షలలో జిల్లాలో మొత్తం 13,154 మంది విద్యార్థులు పరీక్షలకు కేటాయించబడగా, అందులో 13,117 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని . 37 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సాఫీగా నిర్వహించబడ్డాయని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు.

# మహిళలకు ప్రోత్సహం అందిస్తే మగవారికి ధీటుగా రాణిస్తారు - ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :






సింగరేణి అధ్వర్యంలో మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ అధ్యక్షతన శనివారం స్థానిక ఇల్లందు క్లబ్ వేదికగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏరియా జీ.ఎం ఎన్.రాధాకృష్ణ పాల్గొన్నారు. సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ దంపతులు, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డీ.జీఎం పర్సనల్ అశోక్, సీఎం ఓ ఏ ఐ అధ్యక్షులు రమేష్ జ్యోతి ప్రజ్వలన, కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధా కృష్ణ మాట్లాడుతూ మహిళలకు అవకాశాలు కల్పించి ప్రోత్సహం అందిస్తే అన్ని రంగాల్లో మగవారికి దీటుగా రాణిస్తారు అన్నారు. నేడు మహిళలు వివిధ రాంగాల్లో సత్తా చాటుతూ కొన్ని రంగాలను శాసిస్తున్నారని అన్నారు. జీ.ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ దేశంలోని అత్యున్నత పదవి నుండి నేడు అన్ని రంగాలలో స్త్రీలు సత్తా చాటుతున్నారు అన్నారు. సింగరేణి లోనూ మహిళలు అన్ని విభాగాల్లో అండర్ గ్రౌండ్ విధుల్లో కూడా రాణిస్తున్నారు అని వారికి కావాల్సిన కనీసవసతుల కల్పనతో పాటు పనిప్రదేశాల్లో వారి రక్షణ కోసం తగు చర్యలు తీసుకొని వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ముందస్తుగా నిర్వహించిన క్రీడలలో పాల్గొని గెలుపొందిన మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశారు,పి.ఓ.ఎస్.హెచ్ చట్టం పై అవగాహన కోసం నిర్వహించిన పరీక్షలో మంచి మార్కులు సాధించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. సేవా సభ్యులు, సింగరేణి జి.ఎం కార్యాలయ మహిళా ఉద్యోగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లెలో ఇటీవల మరణించిన "రాగుల నర్సవ్వ" కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన లిబీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మెట్ట దేవానంద్ గుడిసె పురుషోత్తం,నల్ల సతీష్ రెడ్డి,గుడిసె అనిల్ కుమార్,సాయి బాబు, మూలే కిషోర్,తిరుపతి, మహేందర్,ప్రభాకర్, కొమురయ్య, వీరేందర్ దాసు తదితరులు.



## మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరం

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన తొంభై తొమ్మిది రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరం ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా.రాపాక రమేష్, డా.మనసా, ఆయుర్వేద వైద్యురాలు డా. నీరజ, ఇతర వైద్య సిబ్బంది మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్లు, మెప్మా సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పి.కృష్ణ ప్రసాద్, ఈ.వసంత్, ఎం.గోపీకృష్ణ, ఎ. రఘురాం, బి.శ్యాంబాబు, ఎ.శిరీష్, వైద్య సిబ్బంది భవాని, శరత్, స్వర్ణలత, ఎ.విజయ, సుజాత, అనిత, గట్టయ్య పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు బావిలో పడి ఇద్దరు బాలురలు మృతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని గోసంగి కాలనీలో నివసించే శ్రీమతి పనేటి శారద తన కుమారుడు సింహాద్రి నరసింహ (10సంవత్సరాలు) 06.03.2026 తేదీన మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని 07.03.2026 తేదీన కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అదే సమయంలో ఆమె అన్న కుమారుడు కొడండం విజయ్ (9 సంవత్సరాలు) కూడా ఇంటి నుండి బయటకు వెళ్లి కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి పిల్లలను వెతికే చర్యలు చేపట్టారు. అనంతరం దర్యాప్తు మరియు శోధన చర్యలలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న ఒక చెరువులో ఇద్దరు బాలుర మృతదేహాలు లభ్యమయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.నేర స్థలం వద్ద పరిస్థితులను బట్టి పిల్లలు బావి యందు పిల్లలు చేపలను పడుతూ ప్రమాదవశాత్తు జారీ చనిపోయినట్లుగా కనబడుతుంది .బావి వద్ద చేపలు పట్టుటకు ఉపయోగించే జాలి మరియు జారీపడినట్టుగా స్పష్టమైన ఆధారాలు లభించినవి.









# బాన్సువాడ ప్రెస్ కాలనీ దొంగతనం కేసు ఛేదించిన బాన్సువాడ పోలీసులు

- నిందితుడు దండగుల ఎల్లప్ప అరెస్ట్: రూ. 45 వేల నగదు, ట్యాబ్ స్వాధీనం
- అర్ధరాత్రి తనిఖీల్లో పట్టుబడ్డ పాత నేరస్తుడు: రిమాండ్‌కు తరలింపు.
- బాన్సువాడ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బాన్సువాడ పట్టణ ఎస్హెచ్ఓ శ్రీధర్ వివరాలు తెలుపుతూ బాన్సువాడ పట్టణంలో ప్రెస్ కాలనీ దొంగతనం కేసును బాన్సువాడ పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, విట్టల్ రెడ్డి పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో నిఘా పెంచిన బాన్సువాడ పోలీసులు, పక్కా వ్యూహంతో పాత నేరస్తుడిని అదుపులోకి తీసుకుని కటకటాల వెనక్కి నెట్టారు. నిందితుడి వద్ద నుండి దొంగిలించిన నగదుతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులను రికవరీ చేసి, బాధితులకు అండగా నిలిచారు.

బాన్సువాడ పట్టణంలోని ప్రెస్ కాలనీకి చెందిన పట్లోళ్ల సుగుణ భర్త హనుమంత్ రెడ్డి 2025 ఆగస్టు 2వ తేదీన తమ ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లారు. అనంతరం ఆగస్టు 7వ తేదీన తిరిగి ఇంటికి వచ్చి చూడగా, గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న రూ.2,50,000 నగదును దొంగిలించినట్లు గుర్తించారు. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బాన్సువాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిన్న మార్చి 14వ తేదీ అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో తాడుకోలు శివాజీ చౌరస్తా సమీపంలో నిందితుడు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. విచారించగా తాను ప్రెస్ కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. దొంగిలించిన రెండున్నర లక్షల రూపాయలలో 45 వేల రూపాయల నగదును మరియు ఒక శాంసంగ్ ట్యాబ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



నిందితుడు దండుగుల ఎల్లప్ప.

**స్వాధీనం చేసిన వస్తువులు:**

1. 45 వేల రూపాయలు
2. శాంసంగ్ ట్యాబ్

పోలీసులు నిందితుడుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఇట్టి కేసును ఛేదించి, నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన బాన్సువాడ ఎస్.హెచ్.ఓ శ్రీధర్ మరియు హెడ్ కానిస్టేబుల్ సి కుమార్, కానిస్టేబుల్ అశోక్, పాండురంగశీ ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లాలో వరుస నేరాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర గ్యాంగ్‌లో ఇద్దరి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును కామారెడ్డి పోలీసులు రట్టు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా గాలించిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి భారీగా వెండి నగలు, నగదు మరియు కాపర్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కామారెడ్డి మండలం వడ్లర్ గ్రామానికి చెందిన వద్దే పద్మ అను మహిళా తేదీ 22.02.2026 న పని నిమిత్తం తన కుమార్తెతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లింది. ఆ సమయంలో ఆమె ఇంటి తలుపులకు తాళం వేసి వెళ్లగా, గుర్తు తెలియని దొంగలు ఇంటి తలుపు తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో భద్రపరచిన సుమారు 3 తులాలు బంగారు పుస్తెలు తాడు , 15 తులాలు వెండి నడుము గొలుసు, 15 తులాలు బ్రేస్లెట్లు, 8 తులాలు వెండి ముద్దలు మరియు కొంత నగదును దొంగిలించి వెళ్లారు. అదే సమయంలో సమీపంలోని మరో ఇంటి తలుపు కూడా పగులగొట్టి అక్కడ ఉంచిన సుమారు 10 తులాలు వెండి ముద్దలను కూడా దొంగిలించినట్లు తెలిసింది. ఈ ఘటనపై దేవన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో తేదీ:28.02.2026 న బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, డిఎస్పి శ్రీనివాస రావు పర్యవేక్షణలో సిఐలు రామన్, సంతోష్ మరియు ఎస్.ఐల బృందం రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలించారు. టెక్రియల్ ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా కనిపించిన సిద్దిపేట జిల్లాకు చెందిన నూనె నర్సింలు మరియు మరో మైనర్ ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా వారు గత రెండు నెలలుగా దేవునపల్లి, తాడ్వాయి మరియు ఎస్.ఎస్.నగర్ మండలాల్లో మూడు ఇండ్లలో దొంగతనాలు చేయడంతో పాటు మూడు ట్రాన్స్ఫార్మర్ల కాపర్ కాయిల్స్ మరియు ఎర్త్ వైర్లు దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. అరెస్టయిన ఈ అంతర్రాష్ట్ర ముఠా సభ్యులు నలుగురు కలిసి ఒక ప్రత్యేక గ్యాంగ్‌గా ఏర్పడి నేరాలకు పాల్పడుతున్నారు. వీరి ప్రధాన లక్ష్యం పగలు మరియు రాత్రి సమయాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించడం. అత్యంత చాకచక్యంగా ఇనుప రాడ్లను ఉపయోగించి ఇంటి ప్రధాన తలుపులు, బెడ్‌రూమ్ మరియు బీరువా లాకులను క్షణాల్లో పగులగొట్టి లోపలికి ప్రవేశిస్తారు. నిమిషాల వ్యవధిలోనే బంగారం, వెండి ఆభరణాలు మరియు నగదును దోచుకుని పరారవుతారు. కేవలం ఇళ్లలోనే కాకుండా, నిర్మానుష్య ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను టార్గెట్ చేసి,



వాటిలోని విలువైన కాపర్ కాయిల్స్ మరియు ఎర్త్ పట్టీలను కూడా దొంగిలిస్తున్నట్లు విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించారు.
అరెస్టు చేసిన నిందితులు వివరములు
నూనె నర్సింలు, జే సి ఎల్.
త్వరలోనే మిగతా ఇద్దరిని కూడా పట్టుకొని అరెస్ట్ చేస్తామని తెలిపారు.

**నిండుతుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వివరములు.**

1.వెండి కాళ్ల పట్టీలు (సిల్వర్ అంక్లెట్) 20 తులాలు
2.వెండి ముద్ద 5 తులాలు
3.వెండి కాళ్ల పట్టీలు (సిల్వర్ అంక్లెట్) 15 తులాలు
4. రెడ్మీ మొబైల్ ఫోన్
5.ఐక్యూ (ఊూూ) మొబైల్ ఫోన్
6.నగదు రూ.4,500/
7.రాగి వైరు సుమారు 15 కిలోలు
8.రాగి ఎర్త్ వైరు సుమారు 10 కిలోలు
9.ఒక ుఎూ శూ బైక్
10. 2 మొబైల్ ఫోన్లు (నిందితులవి)

నూనె నర్సింలు పైన గతం లో సైబరాబాద్ లోని శామీర్పేట, సిద్దిపేట జిల్లా లోని రైపోల్, తొగుట, కుకూనూర్ పల్లి పోలీసు స్టేషన్ లలో దొంగతనం కేసులు గలవు. జీజూ పైన మెదక్, రాజన్న సిరిసిల్ల జిల్లాలు, రామగుండం, సైబరాబాద్ కమిషనరేట్ లలో 9 దొంగతనం కేసులు గలవు. అత్యంత చాకచక్యంగా మరియు సమయస్ఫూర్తితో వ్యవహరించి, ఈ అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన కామారెడ్డి రూరల్ సిఐ రామన్, సదాశివనగర్ సిఐ సంతోష్, దేవునపల్లి ఎస్.ఐలు రంజిత్, భువనేశ్వర్, సదాశివనగర్ ఎస్.ఐ పుష్ప రాజ్, సి.సి.ఎస్ ఎస్.ఐ ఉస్మాన్ మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారని ఇన్చార్జి డిఎస్పి శ్రీనివాస రావు ఈ సందర్భంగా తెలిపారు.

# రక్తదానం చేసిన జనసేన పార్టీ నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జనసేన పార్టీ జిల్లా నాయకులు రక్తదానం చేశారు. శనివారం మార్చి 14వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ కామారెడ్డి జిల్లా నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ గత 13 సంవత్సరాల క్రితం తెలంగాణ గడ్డపైన ఆవిర్భవించిందని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ అధికారంలో వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం కోసం క్రియాశీలక సభ్యత్వాలు జరుగుతున్నాయని మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జాజరి దినేష్ కుమార్, పళ్లెం అరవింద్, మల్లికార్జున్, గణేష్, రవితేజ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

## - టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గ నిరుద్యోగ యువత కోసం ఈనెల 22 న జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తన కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. కామారెడ్డి పట్టణంలో మొత్తంగా 40 కంపెనీల ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని పార్శిరాములు కల్యాణ మండపంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. సుమారు 22 కంపెనీల ప్రతినిధులతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందన్నారు. ఆయా కంపెనీల్లో దాదాపు 4,886 ఉద్యోగ అవకాశాలు ఉన్నట్టు పేర్కొన్నారు. మల్టీ నేషనల్, ఫార్మా, టెలికాం లాంటి దిగ్గజ కంపెనీలు తమను సంప్రదించాయన్నారు. నియోజకవర్గ యువతీయువకులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి 9 రోజులు సమయం ఉందని, ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఉద్యోగ మేళా నాటికి మరొక 12 కంపెనీలు వస్తాయని, సుమారు 40 కంపెనీల ఆధ్వర్యంలో మేళా నిర్వహిస్తామని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి రుసుము లేదన్నారు. జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది జాబ్‌మేళా



ఉంటుందన్నారు. త్వరలో దోమకొండ, బీబీపేట మండలాలను పైలెట్ తీసుకుని ఆ మండలాల్లో యువతులకు ఉపాధి మార్గాలు చూపిస్తామని ఆయన తెలిపారు. త్వరలో విధివిధానాలు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గడ్డం మీది మహేష్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, రంగ రమేష్ గౌడ్, సబ్బని హరికృష్ణ, గంగారాములు, బండారి శ్రీకాంత్, బల్ల శ్రీనివాస్, రాజశేఖర్, సునీల్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వీసా గడువు ముగిసినా నగరంలోనే తిష్ట

## - నైజీరియన్‌ను గుర్తించి తిప్పిపంపిన పోలీసులు

**హైదరాబాద్,మార్చి14 నీలగిరి వార్త**

నగరంలోని కొండాపూర్ ప్రాంతంలో అక్రమంగా నివాసం ఉంటున్న నైజీరియన్ జాతీయుడిని ఈగల్ టీమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యక్తిని విక్టరీ పుయామగన్ (34) అలియాస్ కెన్నీగా గుర్తించిన అధికారులు ఎనిమిదేళ్లుగా భారతదేశంలో ఎటువంటి చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా నివసిస్తున్నట్లు నిర్ధారించారు. నిందితుడిని అనుమతులతో స్వదేశానికి డిపోర్ట్ చేశారు. పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం.. విక్టరీ అపుయామగన్ 2018లో ఘనా నకిలీ పాస్‌పోర్ట్ సాయంతో భారత్‌లోకి ప్రవేశించాడు. మెడికల్ అటెండెంట్ వీసాపై తొలుత ఢిల్లీకి చేరుకున్న కెన్నీ.. ఆ తర్వాత పంజాబ్‌కు వెళ్లి అక్కడ కొంత కాలం జిమ్ ట్రైనర్‌గా పనిచేశాడు. అయితే, తన వీసా గడువు ముగిసినప్పటికీ అధికారులకు దొరక్కుండా అక్రమంగా దేశంలో ఉండిపోయాడు. 2025లో సినిమాల్లో నటించాలనే కోరికతో హైదరాబాద్ కు చేరుకున్న కెన్నీ.. ఇక్కడ జూనియర్ ఆర్టిస్ట్‌గా ప్రయత్నాలు మొదలుపెట్టాడు. తన శారీరక దారుఢ్యంతో ఇప్పటివరకూ సుమారు 5 సినిమాల్లో చిన్న పాత్రలు దక్కించుకున్నాడు. ఇటీవల విడుదలైన హిందీ మూవీ 'టస్కరి'లో నటించిన కెన్నీ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న తెలుగు మూవీ 'వారణాసి'లోనూ నటిస్తున్నాడు. వీసా గడువు ముగిసినా, నకిలీ పత్రాలతో చలామని అవుతున్నాడన్న పక్కా సమాచారంతో ఈగల్ టీమ్ కొండాపూర్‌లో నిఘా పెట్టి అతడిని అదుపులోకి తీసుకుంది. సరైన అనుమతి పత్రాలు లేకపోవడం, నకిలీ పాస్‌పోర్ట్ వినియోగించినందుకు గాను అతడిని అరెస్ట్ చేసి నిబంధనల ప్రకారం స్వదేశానికి పంపించివేశారు.

# ప్రయాణికుల్లా వస్తారు..దోపిడీ చేస్తారు

## - వాహనాల్లో వచ్చే దోపిడీ ముఠా అరెస్ట్

**సూర్యాపేట,మార్చి14 నీలగిరి వార్త**

ప్రయాణీకుల్లాగే ఆటోలో వస్తారు. డ్రైవర్ తో పాటు ప్యాసెంజర్లు కూడా వాళ్లే ఉంటారు. ఫలానా టౌన్ కు వెళ్తుందని, ఫలానా ఏరియాకు వెళ్తుందని చెప్పి ఎక్కించుకుంటారు. ఆ తర్వాత వెళ్లాల్సిన స్టాప్ వచ్చినప్పటికీ ఆటో ఆపరు. ఎవరూ లేని ప్రదేశాల్లోకి తీసుకెళ్లి దోపిడీ మొదలెడతారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఇలాంటి దోపిడీకి పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగలను సూర్యాపేట జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం వెల్లడించారు. జిల్లా ఎస్పీ నరసింహ చెప్పిన వివరాల ప్రకారం.. ప్యాసెంజర్ల వద్ద బంగారం చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేశారు సీసీఎస్ పోలీసులు. ఆటోలో ప్రయాణీకుల్లా నటించి జనాలను నిశ్శబ్ద ప్రదేశంలోకి తీసుకెళ్తారు. ప్యాసెంజర్ల ను బెదిరించి బంగారం చోరీలకు పాల్పడతారు. దొంగల ముఠాను అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి రెండున్నర లక్షల విలువలైన18 గ్రాముల బంగారం , 1.5 కేజీల వెండి , 3 ఆటోలు , 1 బైక్ స్వాధీనం చేసుకున్నారు. గతంలో నిందితులపై ఏపీ, తెలంగాణాలో 9 దోపిడీ కేసులు నమోదైనట్లు చెప్పారు ఎస్పీ. ఇలాంటి ఘటనల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఫీజుల కోసం పోరు దీక్ష

## - నేడే(15 ఆదివారం) ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో దీక్ష

## - కాంట్రాక్టర్లకు 70 వేల కోట్లు ఇచ్చి,ఫీజుల కోసం ఏడు వేల కోట్లు ఇవ్వరా ?- నీల నాగరాజు - బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో అధ్యక్షులు నీల నాగరాజు మాట్లాడుతూ రెండు సంవత్సరాల ప్రభుత్వ నిధుల విడుదలపై శ్వేతపత్రం విడుదల చేయాలి.ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగారిస్తే ప్రభుత్వ పీఠాలు కదిలిస్తాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల పరిపాలనలో ఎవరెవరికి ఎంత నిధులు ఖర్చు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని,ఈ బడ్జెట్ లో ఫీజులకు పదివేల కోట్లు కేటాయించాలని డిమాండ్ తో ఈనెల 15వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ఫీజు పోరు దీక్ష చేపడుతున్నామని అన్నారు.అధికారంలోకి రాగానే ఫీజులకు బకాయిలను విడుదల చేస్తామని, బీసీ విద్యార్థుల పూర్తి ఫీజులను చెల్లిస్తామని, ఐదు లక్షల రూపాయలతో ప్రతి విద్యార్థికి విద్యార్థి భరోసా కార్డులను అందజేస్తామని నమ్మ బలికిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన నేటి వరకు అమలు చేయకపోవడం చాలా దురదృష్టకర మన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని రాష్ట్రమంతా విద్యార్థులంతా ఉద్యమిస్తుంటే,రాష్ట్ర ప్రభుత్వం ఖజానా ఖాళీ ఉందని అబద్ధపు మాటలు చెబుతుందన్నారు,ఏడు వేల కోట్లు ఫీజుల బకాయిలు ఇవ్వలేని ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా బడా కాంట్రాక్టర్లకు 70 వేల కోట్ల రూపాయలను ఎలా ఇచ్చిందని ఆయన ప్రశ్నించారు.గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో 3 లక్షల కోట్ల అప్పు చేశారని, తెలంగాణలోని ప్రతి మనిషికి 1,76 వేల రూపాయలు అప్పు రుద్దారని,అప్పు బడుగులపై రుద్ది, సంపద మాత్రం బడా కాంట్రాక్టర్లకు పంచు తున్నారని ఆయన మండిపడ్డారు.ఫీజులు ఇవ్వలేని ప్రభుత్వం ఇంకొక వైపు 5 వేల కోట్ల తో గాంధీ విగ్రహం పెడుతున్నారని, 22 లక్షల పేద విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఒకవైపు విద్యార్థి లోకమంతా డిమాండ్ చేస్తూ ఉంటే, కాలేజీ అమ్మాయిలకు ఈ స్కూటి లను ఇస్తామని, కళాశాల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం పెడతామని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం చాలా



దారుణం అన్నారు. విద్యార్థులకు కావాల్సింది స్కూటీలు ఎంగిలి మెతుకులు కాదని,ఆత్మగౌరవంతో చదువుకోవడానికి ఫీజుల రియంబర్స్మెంట్ లు కావాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వలన ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 22 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, నాడు కాసోజు శ్రీకాంతాచారి నుండి మొదలుకొని సిరిపురం యాదయ్య వరకు విద్యార్థి అమరులు బలిదానం చేస్తే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని,వచ్చిన తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు ఇవ్వకుండా విద్యార్థులను హరిగోస పెడుతుందని,మళ్లీ విద్యార్థుల చావులకు కారణం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఫీజుల బకాయిలు విడుదల చేయాలని,వచ్చే రాష్ట్ర బడ్జెట్ లో పదివేల కోట్లు ఫీజుల రియంబర్స్మెంట్ నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మార్చ్ ఈనెల 15వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ఫీజు పోరు దీక్షలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి విగ్నేష్,రాజ్ కుమార్,మనిరాజ్,సుమన్,గణేష్,శివ,నిఖిల్,సందీప్,వరుణ్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోల్‌కతాలో పరస్పర దాడులు

## - మంత్రి శశిపంజా ఇంటిపై బిజెపి దాడి

**కోల్‌కతా,మార్చి14 నీలగిరి వార్త**

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో రాజకీయ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్నాయి. అసెంబ్లీ ఎన్నికల వేళ అధికార తృణమూల్ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణతో నగరం యుద్ధక్షేత్రాన్ని తలపించింది. రాష్ట్ర మహిళా మంత్రి శశి పంజా నివాసమే లక్ష్యంగా జరిగిన దాడి ఈ ఉద్రిక్తతలకు కేంద్రబిందువైంది. కోల్‌కతాలోని గిరీష్ పార్క్ సమీపంలో ఉన్న మంత్రి శశి పంజా నివాసంపై శనివారం మధ్యాహ్నం బీజేపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని టీఎంసీ ఆరోపించింది. ప్రధాని మోదీ ర్యాలీకి వెళ్తున్న క్రమంలో నినాదాలు చేస్తూ వచ్చిన కొందరు వ్యక్తులు ఒక్కసారిగా ఇంటిపైకి రాళ్లు, గాజు బాటిళ్లు విసిరారని, బాంబులతో కూడా దాడి చేశారని మంత్రి స్వయంగా ఆరోపించారు. ఈ దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన టీఎంసీ కార్యకర్తలపై బీజేపీ గూండాలు విరుచుకుపడ్డారని మంత్రి పేర్కొన్నారు. ఈ ఘర్షణల్లో సుమారు 50 మందికి పైగా తృణమూల్ కార్యకర్తలు గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానిక ఆసుపత్రులకు తరలించారు. పరిస్థితిని అదుపు చేసే క్రమంలో కొంతమంది పోలీసులకు కూడా గాయాలైనట్లు సమాచారం.ఈ ఘటనపై మంత్రి శశి పంజా తీవ్రంగా స్పందించారు. 'బీజేపీ కార్యకర్తలు కాదు, వారు హంతకులు. ముందస్తు ప్రణాళికతోనే రాళ్లు, బాంబులతో నా ఇంటిపై దాడి చేశారు. నన్ను కూడా లోపలికి తోసేయడం వల్ల తృటిలో ప్రాణాపాయం తప్పింది. బెంగాల్‌లో ఇలాంటి అరాచక సంస్కృతి గతంలో ఎన్నడూ లేదు' అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో గిరీష్ పార్క్ ప్రాంతంలో భీతావహ వాతావరణం నెలకొంది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి.

## ఈ నెల 16న పొట్టి శ్రీరాములు కాంశ్య విగ్రహం ప్రారంభోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి మరియు 58 అడుగుల కాంశ్య విగ్రహా ఆవిష్కరణ మహోత్సవానికి ప్రతి ఆర్యవైశ్యుడు కదిలి రావాలని కొవ్వూరు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధి, ఆహ్వాన కమిటీ మెంబెర్ మద్దుల సత్య నారాయణ పిలువు నిచ్చారు. ఈ నెల 16 న అమరావతి లో అమరజీవి పొట్టి శ్రీరాములు కాంశ్య విగ్రహం ప్రారంభోత్సవం కార్యక్రమం లో పాల్గొనేందుకు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వచ్చిన ఆహ్వానం మేరకు, ఆర్య వైశ్య కార్పొరేషన్ నాయకులు దుండి రాకేష్ అద్వర్యం జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తాళ్లపూడి వచ్చిన ఆయన ఆర్యవైశ్య పెద్దలను కలిసి ఆహ్వానాలు అందించారు. అమరజీవి విగ్రహా ఆవిష్కరణ ఆర్యవైశ్య జాతికి దక్కిన అరుదైన గౌరవం అని, పార్టీలకు అతీతంగా ఆర్యవైశ్య నాయకులు, పెద్దలు, యువత, మహిళలు తామంతా తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవల్సిందిగా కోరారు. కాగాఅదే రోజు ఉదయం ప్రతి గ్రామంలో పొట్టి శ్రీరాములు విగ్రహమునకు దండ వేచి స్మరించుకుని రావలసింది గా ఐ.వి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొనా శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవాన్ని తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామం లో పార్టీ నాయకులు చెవ్వురి రాము, బంగార్రాజులు అద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు నియోజక వర్గ జనసేన ఇంచార్జి టి.వి. రామా రావు ముఖ్య అతిథిగా పాల్గొని కేకు కటింగ్ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. జనసేన పార్టీ అధినేత ఆదేశాలను పాటిస్తూ, పార్టీని ముందుకు నడిపిస్తూ నియోజకవర్గం పార్టీ ని బలోపేతం చేస్తామని టి.వి.ఆర్ పేర్కొన్నారు. సిద్దా రామకృష్ణ, ఆటపాకల సోమ శేఖర్, పూలపల్లి బాలకృష్ణ, అధిక సంఖ్య లో యువ జనసైనికులు పాల్గొన్నారు.




## అల్వాల్ గ్రామంలో పోలీసుల కార్డన్ సెర్చ్

**నీలగిరి వార్తా ప్రతినిధి గోనెగండ్ల:**

మండల పరిధిలో ఆపరేషన్ వజ్ర పహార్ లో భాగంగా గోనెగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్వాల్ గ్రామంలో పోలీసులు విస్తృత కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డిఎస్పీ శ్రీమతి భార్గవి ఆధ్వర్యంలో గోనెగండ్ల సీఐ చంద్రబాబు, ఎమ్మిగనూరు టౌన్ సీఐ శ్రీనివాసులు,ఎమ్మిగనూరు రూరల్ ఎస్సై శ్రీనివాసులు మరియు పోలీసు సిబ్బంది చేపట్టారు.గ్రామంలోని అనుమానాస్పద ప్రాంతాలు, ఇళు ్ల,షాపులు, పంటపొలాల్లో గంజాయి సాగు,అక్రమ మద్యం తయారీ,గుట్కా నిల్వలు,నాటుసారా విక్రయాలు,బెల్ట్ షాపులు వంటి నిషేధిత కార్యకలా పాలపై సోదాలు నిర్వ హించారు.పలు అనుమానిత వ్యక్తులను విచారించగా, పత్రాలు లేని కొన్ని వాహనాల ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ భార్గవి గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు అందరూ పోలీసులకు సహకరించాలని సూచించారు.గంజాయి సాగు, అక్రమ మద్యం తయారీ లేదా విక్రయాలు మరియు బెల్ట్ షాపులు నిర్వహించినట్ల యితే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.గ్రామంలో ఎలాంటి నేరాలు, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,ఏవైనా సమస్యలు ఉన్నా ఆలస్యం చేయకుండా పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.





## గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులుగా తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలు జనంలో విశ్లేషిస్తే చాలని అదే పార్టీ విజయానికి నాంది పలుకుతుందని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు చెప్పిన పథకాలు చెప్పని పథకాలు కూడా అమలు చేశారని అన్నారు. కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కదారి పట్టించి డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. పథకాలకు పంగనామాలు పెట్టి ప్రజలను దగా చేశారని ఆరోపించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కొవ్వూరు నియోజకవర్గానికి చెందిన తోట రామకృష్ణను గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులుగా నియమించడం జరిగింది. ఈ నేపథ్యంలో తోట రామకృష్ణను రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా తోటరామకృష్ణ మాట్లాడుతూ.. పార్టీ తనపై



పెట్టిన బాధ్యతలను శిరసా వహించి శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి తన వంతు కృషిని అందిస్తానని సమస్త గత పట్టిష్టతకు పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలోపెద్దేవం గ్రామ సర్పంచ్ తిరిగిపల్లి సత్యనారాయణ, నాయకులు ఇంటి వీర్రాజు, నామా ప్రకాశం పాల్గొన్నారు.

## ఏబీఎన్ పి ఆర్ ఆర్ కళాశాల లో ఉత్తమ విద్యు తో పాటు ఉద్యోగ అవకాశ కల్పన

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు క్రమశిక్షణతో కూడిన చదువుతో పాటు, ఉపాధిని కల్పించుట కూడా భాద్యతగా తీసుకొని ఏబీఎన్ పిఆర్ఆర్ కళాశాల ముందు ఉంటదని యాజమాన్యం యొక్క ఆదేశాల మేరకు . శనివారం లారెస్ లాబొరేటరీస్ సంస్థ డిగ్రీ మరియు పిజి కెమిస్ట్రీ, ఫార్మసీ మరియు డిప్లొమా ఎలక్ట్రికల్ మెకానికల్, 2025 సంవత్సరంలో పూర్తి చేసిన మరియు 2026 చదువుచున్న, అభ్యర్థులకు కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించుట జరిగినది అని కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం రామ్మోహన్ అన్నారు.ఈ ఎంపికలలో లారెస్ అసిస్టెంట్ వైస్ ప్రసిడెంట్ శ్రీమతి సునీతా దంత ప్రాంగణ ఎంపికలకు హాజరైన అభ్యర్థులకు లర్స్ లాబొరేటరీస్ విధి విధానాలతో పాటు ఇంటర్వ్యూస్ ఎలా ఎదుర్కోవాలో దిశా నిర్దేశం చేసారు. మొత్తం 21 మంది మా శ్రీలారెస్ లాబోరేటిఎస్ సిబ్బంది ఈ ఎ బి ఎన్ కాలేజీ కు రావటం జరిగింది అని, మౌఖిక పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తాము అని, ఎంపికైన అభ్యర్థులకు నేరుగా వారికీ కంపినీ ద్వారా నియామక పత్రాలు త్వరలో అందచేస్తాము అని తెలిపారు.ఈ ప్రాగణం ఎంపికలలో మొత్తం 368- మంది అభ్యర్థులు అందులో పిజి కెమిస్ట్రీ అభ్యర్థులు 184, డిప్లొమా అభ్యర్థులు 35 డిగ్రీ కెమిస్ట్రీ 72 బీఫార్మసీ మరియు ఎం ఫార్మసీ 77




మంది పాల్గొన్నారు అని కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి కె సూరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా రమేష్, పిజి డైరెక్టర్ డా చలపతి రావు ఎం వి వి ఎస్ మూర్తి, ఎండీ నసీర్ ఖాన్, డి సతీష్ కుమార్, బి సత్యనారాయణ, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలతో పెండింగ్ కేసులు పరిష్కారం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరురాజీ మార్గం ద్వారా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడంలో లోక్ అదాలత్ వేదికగా నిలుస్తుందని 9వ అదనపు జిల్లా జడ్జి ఎం అనురాధ అన్నారు. రాష్ట్ర మరియు జిల్లా న్యాయ శానాధికారి సంస్థల ఆదేశాలు మేరకు శనివారం కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా కొవ్వూరు మండలన్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం కొవ్వూరు కోర్ట్ ప్రాంగణల లో పెండింగ్ లో వున్నా సివిల్ మరియు క్రిమినల్ మరియు ప్రీ లిటిగెస న్ కేసులపరిష్కారనిమిత్తము జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో 3 బెంచ్ ల ను ఏర్పాటు చేశారు.జిల్లా కోర్టు లో వున్నా కేసుల పరిష్కారనిమిత్తము ఏర్పాటు చేసిన మొదటి బెంచ్ కు సంస్థ చైర్ పర్సన్ మరియు 9 వ అదనపు జిల్లా జడ్జి ఎం. అనురాధ గారు న్యాయవాది గా జి. శ్రీనివాసరావు వ్యవహిరించారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు లో వున్నా సివిల్ కేసులపరిష్కార నిమిత్తము ఏర్పాటు చేసిన రెండో వ బెంచ్ కు సీనియర్ సివిల్ జడ్జి జి.వి. ఎల్.సరస్వతి. న్యాయవాది గా వై. చలపతి రావు వ్యవహరించారు. అదే విధం గా గా సివిల్ మరియు క్రిమినల్ కేసులపరిష్కార నిమిత్తము ఏర్పాటు చేసిన మూడవ బెంచ్ కు రెండో వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే. నాగలక్ష్మి న్యాయవాది గా పి. హరీష్ వ్యవహరించారు. కక్షి దారులకు కోర్టు




ప్రాంగణం లో సామెవేశం ఏర్పాటు చేసి లోక్ అదాలత్ ప్రాముఖ్యత ను తెలియజేశారు.2004 మరియు 2015 సంవత్సరం.పాత కేసులు రాజీ అయ్యాయి. సివిల్ కేసులు -50 క్రిమినల్ కేసు లు -77 ఇతర కేసులు మొత్తం కలుపుకొని 860 కేసులు రా జీ అయ్యాయి మొత్తం 3,24,79,512 రూపాయలు రాజీ అయ్యాయి.

## సీసీ రోడ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ముప్పిడి శంకుస్థాపన

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం కొవ్వూరు పట్టణంలో 15 వ ఆర్థిక సంఘం నిధులు 29 లక్షల రూపాయలతో గౌతమినగర్ లో నిర్మించే సీసీ రోడ్ పనులను, ఔరంగాబాద్ లో జనరల్ ఫండ్స్ తో రూ. 6 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా జగజ్జీవనారామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుష్కర నిధులు 3 కోట్లు మంజూరయ్యాయని, టెండర్ ప్రక్రియ పూర్తికాగానే పట్టణంలో రోడ్ల నిర్మాణం అంచెలంచెలుగా పూర్తిచేస్తామన్నారు. కొవ్వూరు నుంచి పట్టిసీమ వరకు నేషనల్ హైవే మంజూరు అయ్యిందని, ప్రస్తుతం టెండర్ పూర్తికావాల్సి ఉందన్నారు. రాబోవు పుష్కరాల లోగా 70 కోట్ల వ్యయంతో గోదావరి జలాలను శుద్ధిచేసి పట్టణ ప్రజలకు అందించనున్నామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ , మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి, జిల్లా బిజెపి అధ్యక్షులు పీక్కి నాగేంద్ర, కూటమి నాయకులు మద్దిపట్ల శివరామ కృష్ణ, సూరపని చిన్ని, సూర్యదేవర రంజిత్, పిల్లలమర్రి మురళీకృష్ణ బీవి



ముత్యాలరావు వేమగిరి వెంకటరావు, పాక జయరాం, కండెల్లి రామారావు, అక్షయ పాత్ర శ్రీనివాస్ రవీంద్ర, తాళ్లపూడి మండల బిజెపి అధ్యక్షులు ఇండుగుల రామకృష్ణ రత్న సాయి బిజెపి కొవ్వూరు మండల అధ్యక్షులు డేగల సునీత జనసేన పార్టీ కొవ్వూరు మహిళా అధ్యక్షురాలు కె నవ్య పెనుమాక జయరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 15న ఉస్తాద్ ప్రీరిలీజ్ వేడుకలు
## ఈవెంట్ బద్దలై పోవాలన్న హరీశ్ శంకర్

పవన్‌కల్యాణ్ అభిమానులకు మరో శుభవార్త. పవన్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రీ-రిలీజ్‌వేడుక ఖరారైంది. మార్చి 15న హైదరాబాద్ పోలీస్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5గంటల నుంచి ఈవెంట్ మొదలవుతుందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. అలాగే దర్శకుడు హరీశ్ శంకర్ కూడా ఈ విషయాన్ని తెలియజేస్తూ 'ఈసారి ఈవెంట్ బద్దలైపోవాలి ఫ్రెండ్స్' అని పేర్కొన్నారు. ఇక శనివారం సాయంత్రం 'ఉస్తాద్' ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది. రాశీఖన్నా, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్న ఈ మూవీ మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'గబ్బర్ సింగ్' తర్వాత హరీశ్-పవన్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు ఉన్నాయి.




# డేట్స్ కుదరక దురంధర్ వదులుకున్నా
## సీనియర్ నటుడు అనిల్ కపూర్ వెల్లడి



ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'ధురంధర్ 2' రణ్‌వీర్ సింగ్ ప్రధానపాత్రలో ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో తాను అతిథి పాత్ర వదులుకోవాల్సి వచ్చిందని బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ సినిమాలో ఓ కీలక అతిథి పాత్ర కోసం ఆదిత్య నన్ను సంప్రదించారు. అందులో నటించాలని నేనూ కోరుకున్నా. కానీ, ఆ సమయంలో అప్పటికే మరో దర్శకుడికి డేట్స్ ఇచ్చేశాను. దీంతో 'ధురంధర్ 2'లో నటించలేకపోయాను. ఒకరికి ఇచ్చిన డేట్స్‌ను క్యాన్సిల్ చేసి.. మరో సినిమాను అంగీకరించడం సమంజసం కాదు. అందులో నటించే అవకాశం కోల్పోవడం నా దురదృష్టమే.. కానీ నా బాధ్యత ముందు ఇది చిన్న విషయం. నాకు వృత్తిపై ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ వల్లే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను. చిత్రపరిశ్రమలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే కేవలం టాలెంట్ ఉంటే సరిపోదు. ఇచ్చిన మాట మీద నిలబడటం చాలా ముఖ్యం అని అనిల్ కపూర్ చెప్పారు. భవిష్యత్తులో ఆదిత్య సినిమాలో నటించే అవకాశం రావాలని కోరుకున్నారు. 'ధురంధర్' సూపర్ హిట్ కావడంతో దీని సీక్వెల్‌పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ప్రీబుకింగ్స్‌లో ఈ చిత్రం హవా చూపిస్తోంది. ఇప్పటి వరకూ కేవలం పెయిడ్ ప్రీమియర్స్, అడ్వాన్స్ బుకింగ్స్‌లోనే రూ.27 కోట్లు వసూళ్లు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఇప్పటి వరకూ 5లక్షలకు పైగా టికెట్స్ సేల్ అయినట్లు తెలుస్తోంది. ఇంకా విడుదలకు సమయం ఉండడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా 9530 థియేటర్స్‌లో ఈ చిత్రం విడుదల కానుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే విడుదలై రికార్డులు బ్రేక్ చేయగా.. రెండో భాగాన్ని ఒకేసారి ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు.

# రాజ్ కుమార్ రావుతో కీర్తి సురేష్ జోడీ
## ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వంలో రఫ్తార్



బాలీవుడ్ విలక్షణ నటుడు రాజ్ కుమార్ రావు మరియు సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ తొలిసారిగా జతకట్టబోతున్నారు. వీరిద్దరి క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం 'రఫ్తార్'. ఇంటెన్స్ థ్రిల్లర్ డ్రామాగా రాబోతున్న ఈ ప్రాజెక్టును రాజ్ కుమార్ రావు భార్య, నటి పత్రలేఖ తన సొంత నిర్మాణ సంస్థ 'కాంపా ఫిల్మ్స్'పై అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ సమర్పణలో నిర్మించబోతుంది. విద్యా వ్యవస్థలోని చీకటి కోణాలు, కార్పొరేట్ పోటీ, సక్సెస్ కోసం ఆరాటపడే ఇద్దరు వ్యక్తుల మధ్య సాగే సంఘర్షణ నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ముఖ్యంగా డబ్బు, అధికారం మనుషుల సంబంధాలను ఎలా మారుస్తాయనే అంశాన్ని దర్శకుడు ఆదిత్య నింబాల్కర్ ఈ థ్రిల్లర్‌లో చూపించబోతున్నారు. ఇక నేషనల్ అవార్డు గ్రహీతలైన రాజ్ కుమార్ రావు, కీర్తి సురేష్ కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు అనురాగ్ ఠాకూర్, తాన్యా మణిక్తలా మరియు రజత్ కపూర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో 'సెక్టార్ 36'తో మెప్పించిన ఆదిత్య నింబాల్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో కథనం చాలా ఉత్కంఠభరితంగా ఉంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ భారీ చిత్రాన్ని జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

# దురంధర్ మూవీ టేకింగ్ సూపర్బ్
## అందుకేనేమో ఆదిత్యధర్‌పై అందరికీ అసూయ
### రామ్‌గోపాల్ వర్మ సంచలన కామెంట్స్



సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తన కామెంట్స్‌తో హాట్ టాపిక్‌గా మారారు. బాలీవుడ్ దర్శకుడు ఆదిత్య ధర్ ప్రతిభను ప్రశంసిస్తూనే, ఆయనపై ఇండస్ట్రీ అసూయ చూపిస్తుందంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఆదిత్య ధర్ తెరకెక్కించిన 'ధురంధర్' సినిమా చూసిన తర్వాత తనకు ఆయనపై భారీ అభిమానం పెరిగిందని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆ చిత్రంలోని మేకింగ్, టేకింగ్ తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నారు. ఆదిత్య ధర్ తన ప్రత్యేక శైలితో సినిమా మేకింగ్‌ను పూర్తిగా కొత్త దిశలోకి తీసుకెళ్లారని వర్మ ప్రశంసించారు. అయితే ఇదే సమయంలో పరిశ్రమలో ఆయనపై అసూయ కూడా పెరుగుతోందని వర్మ వ్యాఖ్యానించారు. ఆదిత్య ధర్ తీసుకొచ్చిన కొత్త తరహా మేకింగ్ వల్ల పలు భారీ యాక్షన్ చిత్రాల టీమ్‌లు తమ సినిమాల షూటింగ్‌లను ఆపేసి రీ-షూటింగ్ చేయాల్సి వస్తోందని చెప్పారు. దీంతో కొందరు నిర్మాతలు నష్టపోతున్నారని, అందుకే ఆదిత్య ధర్ ,ఆయన భార్య యామీ గౌతమ్ పతనం కోసం కొందరు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కూడా విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి.

# మరోమారు అనుష్క పెళ్లి వార్తలు
## పెళ్లి పీటలు ఎక్కనుందంటూ సోషల్ మీడియాలో హల్‌చల్

**దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు 'లేడీ సూపర్ స్టార్'గా వెలుగొందిన అనుష్క శెట్టి వివాహ వార్తలు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొన్నేళ్లుగా ఆమె పెళ్లిపై అనేక ఊహాగానాలు వచ్చినప్పటికీ, ఈసారి మాత్రం ఆమె త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. 44 ఏళ్ల అనుష్క ఈ ఏడాది పెళ్లి పీటలు ఎక్కేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరుడు ఆమె కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన బెంగళూరుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపారవేత్త అని, ఇది పూర్తిగా పెద్దలు కుదిర్చిన సంబంధమని సమాచారం. ఇప్పటికే ఇరు కుటుంబాల మధ్య చర్చలు పూర్తయ్యాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చాలా కాలంగా అనుష్క పేరు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో కలిపి వినిపిస్తున్నప్పటికీ, వారిద్దరూ కేవలం ప్రాణ స్నేహితులమని పలుమార్లు స్పష్టం చేశారు. తాజా పరిణామాలతో ఈ రూమర్లకు చెక్ పడే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు, అనుష్క గత చిత్రం 'ఘాటి' ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె కేవలం మలయాళ చిత్రం 'కథనార్' షూటింగ్‌లో మాత్రమే పాల్గొంటున్నారు. ఈ సినిమా పనులు పూర్తయిన వెంటనే ఆమె వివాహం చేసుకునే ఛాన్స్ ఉందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.**

